జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 15 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 312 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , ఉత్తరాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:13 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

**స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,జనవరి14(ప్రజాజ్యోతి): పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ


మిగతా1 2లో..

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**29మంది మావోల లొంగుబాటు**

రాయపూర్,జనవరి14(ప్రజాజ్యోతి): మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల

మిగతా 2లో..



## శబరిగిరులపై మకరజ్యోతి దర్శనం

- మార్మోగిన స్వామి శరణం నామస్మరణం
- పులకించిపోయిన అయ్యప్ప భక్తులు

**తిరువనంతపురం,జనవరి14(ప్రజాజ్యోతి):** శబరిగిరులపై మకర జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణల మధ్య మకర జ్యోతిని అయ్యప్ప మాలధారణలో ఉన్న స్వాములు భక్తి తన్మయత్వంతో దర్శించుకున్నారు.

మిగతా 12లో..

## టిఎంసి పిటిషన్ తిరస్కరణ

కోల్‌కతా,జనవరి14(ప్రజాజ్యోతి): ఐ-ప్యాక్ సంస్థపై ఇటీవల జరిపిన దాడుల్లో తమ పార్టీ ఫైళ్లు, ఎన్నికలకు సంబంధించిన డేటాను

మిగతా 12లో..

# అక్రమాల బర్ఫీ సూట్..

**రిజిస్ట్రేషన్ రుసుము.. తీగ లాగితే కదులుతున్న డొంక..!**

**తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్ల పాత్రపై అనుమానాలు**

## వ్యవహారంలో కూపీ లాగుతున్న అధికారులు




హైదరాబాద్, జనవరి14(ప్రజాజ్యోతి): ధరణి పోర్టల్ ప్రారంభం నుంచి ఎన్ని లావాదేవీల్లో ఇలాంటి పొరపాట్లు జరిగి ఉంటాయనే దానిపై ప్రశ్నలు ఉ త్పన్నమ వుతున్నాయి. రూ.వం దల కోట్ల విలువైన భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో మాత్రం రుసుం మొత్తంలో నామమా త్రంగా 1శాతం చెల్లిం చినా లావాదేవీలు పూర్తయ్యాయి. సాఫ్ట్‌వేర్ లో లోపాలు ఉంటే... దస్త్రాలను ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్లు మిన్నకున్నారు. 2020లో ప్రైవేటు సంస్థ ద్వారా ప్రారంభమైన ధరణి నుంచి ప్రస్తుత భూభారతి వరకు... అనేక సాంకేతిక లోపాలు కనిపించడం గమనార్హం. జనగామలో వెలుగుచూసిన సాగు భూముల రిజిస్ట్రేషన్ ఈ-చలానా చెల్లింపుల్లో మోసం వ్యవహారంలో రోజురోజుకు అనేక కొత్త విషయాలు బహిర్గతం అవుతున్నాయి. ఏసిబి ఎస్పీ సింధుశర్మ నేతృత్వంలోని హైలెవెల్ కమిటీ ఈ వ్యవహారంపై అన్వేషణ ప్రారంభిం చింది.

స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించిన ప్రకారం... భూమి మార్కెట్(బుక్ వాల్యూ) విలువలో 7.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీ, మ్యుటేషన్‌కు ఎకరాకు రూ.2,500, పాస్

మిగతా 2లో..




## ఉత్సాహంగా సాగిన కైట్ ఫెస్టివల్

- పరేడ్ గ్రౌండ్‌లో సందడిగా ఎగిరిన పతంగులు
- నోరూరించేలా స్వీట్ స్టాల్స్



హైదరాబాద్,జనవరి14(ప్రజాజ్యోతి): సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 'అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ 2026' ప్రారంభమైంది. రంగురంగుల పతంగులతో భాగ్యనగర ఆకాశం ఒక అద్భుతమైన కాన్వాస్‌లా మారిపోయింది. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలో ప్రపంచం నలుమూలల నుంచి కైట్ ఫ్లయర్స్ తరలివచ్చారు.

మిగతా 2లో..

## మహిళా ఐఎఎస్‌పై

# అసత్య కథనాలు

## టీవీ ఛానల్ జర్నలిస్టుల అరెస్ట్

- చట్టప్రకారం విలేకర్ల అరెస్ట్
- విచారణకు రమ్మంటే పారిపోతే ఎలా?
- రాత్రికి రాత్రే ఫ్లైట్ టిక్కెట్ బుక్ చేసుకుని పరారీ
- అందుకే ఇద్దరిని అరెస్ట్ చేశాం..
- వివరాలు త్వరలో వెల్లడిస్తాం
- మీడియాతో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్
- మహిళపై ఉద్దేశ్యపూర్వక దుష్ప్రచారం
- వ్యక్తిగత దాడులు.. చరిత్ర హననం.. అసభ్య వ్యాఖ్యలు
- మహిళల అవమానాన్ని సహించేది లేదు
- ఎక్స్ వేదికగా సజ్జన్నార్ ఘాటు వ్యాఖ్యలు





హైదరాబాద్,జనవరి14: తెలంగాణలో ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచేలా వార్తలు ప్రసారం చేసిన కేసులో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు దూకుడు పెంచారు. తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తరఫున సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్‌పై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి ఓ ఛానల్ ఇన్‌పుట్ ఎడిటర్‌తో పాటు ఇద్దరు రిపోర్టర్లను అరెస్ట్ చేశారు. కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్తుండగా

మిగతా 2లో..

## వ్యక్తిత్వ హననం జరిగితే సహించం

**వ్యక్తులు, కుటుంబాలపై తప్పుడు వార్తలు సరికాదు**

**మహిళా ఐఎఎస్ కేసుపై డీజీపీ శివధర్ రెడ్డి స్పందన**

హైదరాబాద్,జనవరి14(ప్రజాజ్యోతి): చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి హెచ్చరించారు. మహిళా ఐఏఎస్ అధికారి గౌరవానికి భంగం కలిగించేలా ఓ టీవీ ఛానల్, యూట్యూబ్ ఛానళ్లలో కథనాలు ప్రసారమైన నేపథ్యంలో డీజీపీ స్పందించారు. 'సోషల్ మీడియా అత్యుత్సాహంపై గతంలోనే హెచ్చరించాం. సోషల్ మీడియా పేరుతో వ్యక్తిత్వ హననం చేస్తే చర్యలు తప్పవు.

మిగతా 2లో..

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

**పండగపూట కక్షసాధింపు చర్యలు తగవు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం**

**రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన**

**జర్నలిస్టుల అరెస్టులను ఖండించిన కేటీఆర్**

హైదరాబాద్,జనవరి14(ప్రజాజ్యోతి): ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును మాజీ మంత్రి

మిగతా 2లో..



# సంపాదకీయం

## సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం !

కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయంనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు. అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపుకుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది. తెలుగు రాష్టాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి, నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు.. గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్పృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు. కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి.ముఖ్యంగా ఈ మూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం కలుగుతుంది.పంచభూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్నపదమని నమ్మకం.ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు, గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడించే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి నైవేద్యాలలో కట్టుపొంగలి, చక్కెర పొంగలి ఉంటాయి. పొంగలిలో ఉపయోగించే పెసరపప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం శ్లేష్మాన్ని పోగొట్టి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. నెయ్యి శరీరానికి పుష్టిని, ఎముకలకు బలాన్ని ఇస్తుంది. తెల్లవారు జామునే లేవడం, స్నానం, భగవంతుని ప్రార్థించడం, పూజ, నైవేద్యాలు, ఆరోగ్య కారకం. పార్వతి దేవి శివుని భక్తగా పొందడానికి తపస్సు చేసి పూజించి.. పెసరపప్పు, బియ్యం, నెయ్యి కలిపి వండిన పొంగలిని నివేదన చేసినట్లు పురాణ కథనం.

## వ్యక్తిత్వ హననం జరిగితే సహించం

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తులు, కుటుంబాల గురించి తప్పుడు వార్తలు వేయవద్దు. వ్యక్తిగత అంశాలపై ఫేక్ న్యూస్ ప్రచారం చేయకూడదని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వ్యక్తిత్వ హననంపై డీజీపీ శివధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గతంలోనే తమ విధానాన్ని వెల్లడించినట్లు గుర్తు చేశారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన అక్టోబర్ ఒకటో తేదీన జరిగిన విలేకరుల సమావేశంలో.. సోషల్ మీడియా వినియోగంపై మార్గనిర్దేశర చేస్తూ, చట్ట పరిమితులను దాటి వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశానని పేర్కొన్నారు. సోషల్ మీడియా పేరుతో ఎవరైనా వ్యక్తిత్వ హననం చేయడం, ఇతరుల శీలానికి భంగం కలిగించడం, క్యారెక్టర్ అసాసినేషన్‌కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తమ విధానంగా తెలియజేశానన్నారు. అలాగే ఇతర వ్యక్తుల గురించి, వారి కుటుంబ సభ్యుల గురించి తప్పుడు వార్తలు ప్రచారం చేయడం, అసత్య ఆరోపణలు చేయడం, ఫేక్ న్యూస్‌ను సర్క్యులేట్ చేసి వ్యక్తిగత జీవితాల్లో జోక్యం చేసుకోవడం అనుమతించబోమని మరోమారు స్పష్టం చేశారు. చట్టానికి లోబడి, నిర్మాణాత్మక విమర్శలు, అభిప్రాయాలు వ్యక్తం చేసుకోవడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని డిజిపి అన్నారు .అయితే ఆ పరిమితులను దాటి, సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ అబద్దాలు ప్రచారం చేస్తే మాత్రం సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అక్రమాల బర్త్ సూట్..

మొదటిపేజీ తరువాయి..

పుస్తకానికి రూ.350, హరితపన్నుగా రూ.50... ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సందర్భంగా చెల్లించాలి. మార్కెట్ విలువ ఆన్‌లైన్‌లో ముందుగానే నిర్ధారించి ఉంటుంది. సర్వే నంబరును ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే ఎంత చెల్లించాలనేది కంప్యూటర్ తెరపైన కనిపిస్తుంది. చెల్లింపుల్లో ఏ ఒక్క రూపాయి తక్కువైనా ఆ రిజిస్ట్రేషన్ ఆటోమేటిక్‌గా తిరస్కారానికి గురవుతుంది. కానీ, 4,800 లావాదేవీల్లో 1శాతం రుసుం మాత్రమే చెల్లించినా ఎక్కడా రిజిస్ట్రేషన్ రిజెక్ట్ అవలేదు. ధరణి/భూభారతి పోర్టల్‌లో ఉన్న బలహీన సాంకేతికత అక్రమ లావాదేవీలకు ఆస్కారం కల్పించిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ధరణిని ప్రైవేటు సంస్థ నిర్వహించగా, ఇప్పుడు భూభారతి ఎన్ఐసీ చేతిలో ఉంది. ధరణి నుంచి భూభారతిగా మారిన తర్వాత కొనసాగిన లోపాలు, ప్రస్తుతం వెలుగు చూసిన ఈ-చలాన్ల సొమ్ము దారిమళ్లింపునకు అనుమతిచ్చిన సాఫ్ట్‌వేర్ బలహీనతలపై రెవెన్యూ శాఖ దృష్టి సారించింది.

సీఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ మంద మకరందు వీటిపై ఎన్ఐసీ నిపుణులతో చర్చిస్తున్నట్లు సమాచారం. సాగు భూముల రిజిస్ట్రేషన్లకు అత్తెసరు ఛార్జీలు చెల్లించినా వాటిని ఆమోదించి డీడ్స్‌పై సంతకాలు చేసిన తహసీల్దార్ల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆన్‌లైన్ సెంటర్‌లో చలానా చెల్లించి నిర్దిష్ట తేదీన తహసీల్దారు-సంయుక్త సబ్ రిజిస్ట్రార్ వద్దకు భూముల క్రయ, విక్రయదారులు, నలుగురు సాక్షులు కూడా వస్తారు. పాసుపుస్తకాలను, ఫొటోలను, సెల్ నంబర్లను పరిశీలించుకోవడం, రికార్డుల్లో ఉన్న వ్యక్తి, హాజరైన యజమాని ఒక్కరేనా అనేది తేల్చుకోవడం తహసీల్దారు బాధ్యత. దీంతోపాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలను ప్రభుత్వ నిబంధనల మేరకే చెల్లించారా అనేది కూడా తప్పనిసరిగా పరిశీలించడమనేది మరో ముఖ్యమైన విధి. ఈ విషయంలో ధరణి ఆపరేటర్ ముఖ్య సహాయకుడిగా పనిచేయాలి. కీలక బాధ్యతల విషయంలో తహసీల్దార్లు, ఆపరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర అంశంగా రెవెన్యూ శాఖ భావిస్తోంది.

# మహిళా ఐఏఎస్‌పై అసత్య కథనాలు


మొదటిపేజీ తరువాయి..

ఇన్‌పుట్ ఎడిటర్‌ను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. అలాగే.. మహిళా ఐఏఎస్‌ను కించపరిచే విధంగా 44 యూట్యూబ్ ఛానల్స్ కథనాలు ప్రసారం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఆయా యూట్యూబ్ ఛానళ్లపై చర్యలకు రంగం సిద్ధమైంది. ఛానల్స్ బాధ్యులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు సీసీఎస్ పోలీసుల సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే పలువురిని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో పోలీసుల దూకుడుతో పలువురు యూట్యూబ్ ఛానల్స్ నిర్వాహకులు అజ్ఞాతంలో ఉన్నట్లు సమాచారం. కాగా.. సీఎం ఫొటో మార్ఫింగ్, మహిళా ఐఏఎస్‌పై అసభ్యకర కథనాలపై తెలంగాణ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు 8 మంది సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విసి.సజ్జనార్ పర్యవేక్షణలో ఈ బృందం పనిచేస్తోంది. దర్యాప్తు వేగంగా పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీఅయ్యాయి. ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహారంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు. మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలన్నారు. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పిలిస్తే.. విచారణకు రావాలి కదా అంటూ.. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారని అన్నారు.అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం.త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుందని సజ్జన్నార్ అన్నారు. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే అవుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారని నిలదీసారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి. సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోందని సీపీ తెలిపారు. తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారం ఘటన తీవ్ర దుమారాన్ని రేపుతోంది. మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచిన కేసును విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్‌ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ నడువనుంది. ఇదిలా ఉండగా.. మహిళా అధికారిపై అసత్య కథనాలు ప్రసారం చేయడంపై సీపీ సజ్జనార్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరమని అన్నారు. ఇకపై మహిళలను అవమానిస్తే సహించేది లేదని సీపీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మహిళలపై విమర్శ కాదు.. దుష్ప్రచారం నేరం. ప్రజా జీవితంలో విమర్శలు సహజమే. కానీ మహిళలపై వ్యక్తిగత దాడులు, చరిత్ర హననం, అసభ్య వ్యాఖ్యలు విమర్శలు కావు.. అవి క్రూరత్వం. ప్రభుత్వ ఉద్యోగి అయినా, ప్రైవేట్ ఉద్యోగి అయినా, గృహిణి అయినా మహిళ గౌరవం అపరిమితం. టీవీ చర్చలు, సోషల్ మీడియా పోస్టులు, వార్త కథనాల పేరుతో మహిళలపై దూషణలు అసహ్యకరం. నేడు ప్రతి పనిలో మహిళలు ముందువరుసలో నాయకత్వం వహిస్తున్నారు. పాలన, పోలీసు శాఖ, శాస్త్ర రంగం, మీడియా సహా ప్రజాజీవితంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇల్లు-ఉద్యోగం రెండింటినీ సమతుల్యం చేస్తున్నారు మహిళలు. కనిపించని బాధ్యతలతో కుటుంబాన్ని నడుపుతూ.. సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న మహిళలపై దాడులు ప్రగతిపై దాడులే. భారతీయ సంప్రదాయం చెబుతున్న సందేశం ప్రకారం 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' .. మహిళలకు గౌరవం ఉన్న చోటే సుభిక్షం ఉంటుంది. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరం. వ్యక్తిగతంగా దెబ్బతీయడం, ప్రతిష్ఠను నాశనం చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. మహిళలను గౌరవించని సమాజం భవిష్యత్తును కోల్పోతుంది. ముందుండి నడిపిస్తున్న మహిళలను కించపరచడం దేశానికే నష్టం. స్పష్టమైన సందేశం ఒక్కటే.. మహిళలపై అవమానం, వివక్ష, చరిత్ర హననం ఇక సహించబోము. ది ఫ్యూచర్ ఈజ్ ఫీమేల్.. ఆ భవిష్యత్తు గౌరవంతోనే నిర్మితమవుతుంది.. అవమానంతో కాదు' అంటూ సీపీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి..

హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పాలన చేతగాని సర్కారు.. పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. జర్నలిస్టుల అరెస్టులు, మీడియా- డిజిటల్ మీడియాపై సిట్లతో ఎవర్ని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. మీ స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య హననానికి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాపాలన? ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణచారి, సుధీర్‌లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో విదేశాలకు వెళ్తుండగా దొంతు రమేశ్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేయగా.. మరో ఇద్దరు రిపోర్టర్లను సైతం అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఐఏఎస్, మంత్రి వార్త వ్యవహారంలో ఎన్టీవీ న్యూస్ ఛానల్‌పై చర్యలకు సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం.. ఈ మేరకు జర్నలిస్టులను అరెస్టు చేశారు. సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు



కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

మొదటిపేజీ తరువాయి..

వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుద్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుద్రాపై రూ.2 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన శ్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గిన్నట్లైంది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీనపడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

## ఉత్సాహంగా సాగిన కైట్ ఫెస్టివల్

మొదటిపేజీ తరువాయి..

రష్యా, పోర్చుగల్, సింగపూర్, శ్రీలంక, థాయిలాండ్, ఉక్రెయిన్, వియత్నాం, జపాన్, ఇటలీ, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా వంటి 19 దేశాల నుండి 40 మంది నిపుణులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అలాగే భారత దేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ స్థాయి కైట్ ప్లేయర్స్ పాల్గొని వైవిధ్యమైన పతంగులను ఎగురవేస్తున్నారు. భూమి నుండి ఆకాశానికి రంగురంగుల సందేశాలు పంపుతున్నారా అన్నట్టుగా గ్రౌండ్ అంతా పతంగులతో నిండి పోయింది. డాల్ఫిన్లు, కార్టూన్ క్యారెక్టర్లు, డ్రాగన్లు, భారీ ఆకారాల్లో ఉన్న గాలిపటాలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడి ప్రజల ఉత్సాహం, ఆతిథ్యం అద్భుతం అని అంతర్జాతీయ ప్లయర్స్ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఏడాది మరికొన్ని పతంగులతో పాటు ప్రత్యేక ఆకర్షణలు కూడా తోడయ్యాయి. అక్కడ వివిధ రాష్ట్రాల సంప్రదాయ మిఠాయిల స్టాల్స్ ఆహార ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. జనవరి 16 నుంచి 18 వరకు పరేడ్ గ్రౌండ్‌లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్, అలాగే గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్ కూడా జరగనున్నాయి. ఇదిలావుంటే కైట్ ఫెస్టివల్‌కు తోడు స్వీట్ ఫెస్టివల్ కూడా అలరించింది. రకరకాల స్వీట్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి.



# వైభవంగా గోదారంగనాథుల కల్యాణం

- ఆలయాల్లో ఘనంగా వేడుకలు
- భారీగా తరలివచ్చిన భక్తులు
- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు





**మామడ జనవరి 15 (ప్రజా జ్యోతి) :** మామడ మండలం లోని పొన్కల్ గ్రామంలో గల శ్రీ గోదా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గోదారంగనాథుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణ తంతును తిలకించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాలతోపాటు అనంతపేట మరియు పోతారం గ్రామ ప్రజలు గోదాదేవి వైపు నుంచి, పొన్కల్ గ్రామస్తులు రంగనాథుని వైపుగా బయలుదేరి ఎదురుకోళ్ల మహోత్సవంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఇందులో భాగంగా విగ్రహాలను ప్రధాని వీధుల గుండా మంగళ వాయిద్యాలతో ఆలయానికి తీసువచ్చారు. కార్యక్రమంలో అర్చకులు మరింగంటి రామచంద్రచార్యులు, వేణు వేద పండితుల ఆధ్వర్యంలో మహోత్సవం కన్నుల పండుగగా జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో గల ఉన్నత పాఠశాల నుంచి ఎన్‌సిసి విద్యార్థిని విద్యార్థులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాల సర్పంచులు మరియు అన్ని పార్టీల నాయకులు, విడిసి మరియు విటిడిసి సభ్యులు గ్రామప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సదర్మాట్ బ్యారేజి ప్రారంభానికి సర్వం సిద్ధం

- రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు ప్రతిష్ట ఏర్పాట్లు
- పొన్కల్ సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం





**మామడ జనవరి 15 (ప్రజా జ్యోతి) :** ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్మల్ జిల్లాలో పర్యటించి, సదర్మాట్ బ్యారేజీ ప్రారంభం చేయనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి బ్యారేజీ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్, ప్రారంభోత్సవ వేదిక, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు. సదర్మాట్ బ్యారేజీతో వేలాది ఎకరాలకు సాగునీరు అందనుండటంతో రైతుల కల సాకారమవుతుందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతే కాకుండా ఈ నెల 16న నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభకు అవసరమైన ఏర్పాట్లను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి సభా స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లపై సమీక్షించారు. సభ విజయవంతానికి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దస్తురాబాద్ మండల కేంద్రంలో ముగిసిన ధనుర్మాస పూజలు

## లక్ష్మీనరసింహ ఆలయంలో గోదా రంగనాథుల కళ్యాణం







**దస్తురాబాద్ జనవరి 14(ప్రజాజ్యోతి) :** దస్తురాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ లక్ష్మి నరసింహ నరసింహాఆలయంలో నెల రోజులుగా జరిగిన ధనుర్మాస పూజలు ఘనంగా ముగిశాయి ఈ సందర్భంగా బుధవారం గోదా రంగనాదుల కళ్యాణం అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు పండితులు శేషం శఠగోపం నరేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాకు చెందిన అర్చకులు తిరుమంజనం వంశీకృష్ణ ఆచార్యులు సహకరించారు అత్యంత భక్తి భావనతో నెలరోజుల దీక్షతో మబ్బున రంగనాథుని పూజించి తన 30 పాశురాలతో పరమాత్ముని పరవశింపజేసి పరిణయ మాడిన గోదా ఆండాళ్ దేవి వృత్తాంతాన్ని కళ్ళకు కట్టినట్లుగా శఠగోపం నరేష్‌ఆచార్య వివరించారు కళ్యాణ కార్యక్రమంలో అనువంశిక భక్తులు ఖానాపూర్ మంత్రారాజ్యం గోదాదేవి ఆల్వారచార్యులు అమ్మవారికి మంగళ సూత్రాలు బహుకరించగా వారి కుమారులు మంత్రరాజం పావని గిరిధర్ తో పాటు వడ్లకొండ శ్రీనివాస్ కటకం మధు గ్రామ సర్పంచ్ వర్దల్లి గోపాల్ దంపతులచే కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం గ్రామస్తులచే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామ పెద్దలు రామగిరి ప్రభాకర్ అడ్డాల రాజనర్సయ్య బరిగెల లక్ష్మి తోపాటు గ్రామ యువజన సంఘం సభ్యులుస్వామి కళ్యాణ కార్యక్రమానికి అవసరమైన వసతులను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు ఖానాపూర్ కు చెందిన సమస్త మంత్రరాజ్యం,కుమారం పరివారం కళ్యాణకార్యక్రమంలో పాల్గొని గోదా రంగనాథుల కృపకు పాత్రులయ్యారు.

# బాబా ధ్యాన మార్గమే మహా భాగ్యం


## సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో అన్ని కష్టాలు తొలగాలి



**ఆసిఫాబాద్, జనవరి 14 (ప్రజాజ్యోతి) :** అనంత విశ్వంలో మనమున్నాము మనలో విశ్వం దాగి ఉంది అదే ఈశ్వర రూపము శ్రీశ్రీశ్రీ పరమ హంస సద్గురు పులాజి బాబా దైవ స్వరూపుడైన భగవంతుడు ఎందరో జీవితాలను మార్చిన మహాయోగి అని పురుషోత్తం అన్నారు.మద్యానికి బానిసై కుటుంబ పోషణను మరిచిన వారికి ఆయన బోధనలు వెలుగులు నింపాయన్నారు. ఆయన మార్గం, ఆయన మాటలు, బోధనలు, కీర్తనలను, భజన, పాటలు విన్న జన్మ ధన్యం అవుతుందన్నారు.పూలాజీ బాబా జీవితం సమస్త మానవాళికి ఆదర్శమని పేర్కొన్నారు.శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా వార్షికోత్సవాలు ఇప్పుడు పల్లెల్లో నిర్వహించడం హర్ష నియమన్నారు.ఆయన పేరు తలుచుకుంటేనే...మనిషీ జీవితం మారుతుందని భక్తులు ఆయన మార్గానికి దాసోహం అన్నారు. పూలాజీ బాబా ప్రవచనాలు ఎంతోమంది ప్రజల్లో మార్పును తీసుకువచ్చాయన్నారు.చెడు మార్గంలో నడిచేవారు బాబాను దర్శించుకొని వేలాదిమంది, కోట్లాది జనులు మంచిగా మారిన కుటుంబాలెన్నో ఉన్నాయన్నారు. సంక్రాంతి,భోగి పండుగ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లాలో సంబరాల సందడి నెలకొంది. పలు గాలిపటాల దుకాణాల్లో వ్యాపారులకు గిరాకీ రద్దీగా మారింది.పల్లెల్లో చిన్నారుల ఆటలపాటాలతో గాలి పటాలు దర్శన మిస్తున్నాయి. సంక్రాంతి పండుగ వచ్చిందంటే చిన్నారుల్లో చిరునవ్వు. మెలియాడుతుంది. సంక్రాంతికి చిన్నారులకు ఎట్టిపరిస్థితుల్లోనూ వారికి ఎగిరే గాలి పటాలు కొనియ్యాలని తల్లిదండ్రులతో వాదనలు పెట్టుకుంటారు. తల్లిదండ్రులు వాళ్ళ మంకు పట్టుకు ముందుగా గాలి పటాలే కొంటారు. ప్రజలందరి జీవితాల్లో అన్ని కష్టాలు తొలగిపోయి, భోగభాగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రజలందరికీ సంక్రాంతి, భోగి పండుగ శుభాకాంక్షలు వాంకిడి మండల అర్లి గ్రామానికి చెందిన యువకుడు వసాకే పురుషోత్తం పలు సూచనలు, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ ఇంటిం టికి సంబరాలు తెచ్చే సంక్రాంతి పండుగ అన్నారు. సంక్రాంతి పండుగ ఇంటింటికి సంబురాలు తెచ్చిందనా. మూడు రోజుల పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇంటింటికి సంక్రాంతి పండుగ సందడి నెలకొందని తెలిపారు. భోగి,సంక్రాంతి,కనుమ మూడు రోజుల పండుగలను ప్రజలందరూ ఘనంగా సంతోషకరమైన వాతావరణంతో జరుపుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి ఇండ్లలో రకరకాల పిండి వంటకాలు తీరైన వంటకాలు చేస్తారన్నారు. సదురా ప్రాంతాలలో ఉన్న ఉద్యోగస్తులు, చదువుకునే పిల్లలు, ప్రయాణం ప్రశాంతమైన, బాధ్యత యుతంగా చేయాలన్నారు. సరదాగా గడిపే పండుగను నిర్లక్ష్యంతో చేదుగా మార్చద్దని తెలియజేశారు. సంక్రాంతికి గాలి పటాలు ఆడే టప్పుడు రోడ్లపై చిన్నారులను తల్లిదండ్రులు గమనించాలని తెలిపారు. సంక్రాంతి పండుగ ఇళ్లలో శుభకార్యాలను తలపెట్టడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా వెలుగుల పండుగ కావాలని కోరారు.చిన్నారులు రంగవల్లికలు, గాలిపాటలు కొనుగోలుతో జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సందడి ఏర్పడింది. సంక్రాంతి పండుగను అందరూ సుఖసంతోషాలతో, ఆహ్లాదకరంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవలన్నారు.

# రోటి గూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**జన్నారం, జనవరి 14 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని రోటి గూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న నాడెం సాయవ్వ గుండె నొప్పితో ప్రైవేట్ ఆస్పత్రిలో చేరగా ఆమెకు స్టెంట్ వేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రోటీ గూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో రూపాయలు 38,500 విరాళాలు సేకరించి బుధవారం రోజున ఆమెకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన సాయవ్వ కు దాతలు ముందుకు వచ్చి సహాయం అందించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఉప్పు తిరుపతి, సేపూరి గోపాల్, జాలపల్లి మల్లారెడ్డి, ఒడ్డేటి రమేష్, ఉప్పు నరేష్, ఉప్పు సతీష్, ఉప్పు రెడ్డి, ఉప్పు సురేష్ ,పులిశెట్టి భగత్, కుంట నాగేష్, మరియు గ్రామ ఉపసర్పంచి గాజుల సత్తయ్య తనవంతుగా సహాయం అంద చేశారు.



# జిల్లాను తీసి వేస్తే బిజెపి రాష్ట్ర వ్యాప్త ఆందోళన

- వీబీ-జీ రామ్ జీ అద్భుత పథకం - ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్కు అక్కసు ఎందుకు?
- కేసరి ఆంజనేయులు గౌడ్ ఆత్మ నిర్భర్ భారత్ బిజెపి జిల్లా కన్వీనర్



**ఆసిఫాబాద్, జనవరి 14 (ప్రజాజ్యోతి) :** రెబ్బెన మండలం గోలేటి బిఎంఎస్ కార్యాలయం బిజెపి సమావేశంలో ఆత్మనిర్భర్ భారత్ కొమరం భీమ్ జిల్లా కన్వీనర్ కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... గ్రామీణ పేదలకు ప్రతి ఒక్కరికి 125 రోజులపాటు పని కల్పించడం తోపాటు పల్లెలకు దీర్ఘకాలిక ఆస్తులను సృష్టించేందుకు కేంద్రం తీసుకొచ్చిన వీబీ-జీ రామ్ జీ చట్టం అద్భుతమైందని సమావేశంలో ఆయన మాట్లాడారు...వ్యవసాయ సీజన్లో కూలీలు దొరక్క ఇబ్బంది పడుతున్న అన్నదాతలకు ఈ పథకంతో ఉపశ మనం లభిస్తుంది. నూతన చట్టం అమలుతో ఏటా రూ.1,51,282 కోట్లు ఖర్చవుతుంది. ఇందులో కేంద్ర వాటా రూ.95,692 కోట్లు, అన్ని రాష్ట్రాల వాటా మొత్తం కలిపి రూ.55,590 కోట్లు. గతేడాదితో పోల్చితే కేంద్రం ఈ ఏడాది అదనంగా రూ.17 వేల కోట్లు ఖర్చు చేయ బోతోంది. తెలంగాణకు కూడా అదనంగా దాదాపు రూ. 340 కోట్లు కేంద్రం అందిస్తుందని తెలిపారు. ప్రజలకు మంచి జరు గుతుంటే కాంగ్రెస్కు అక్కసు ఎందుకన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటు అని ఆరోపించారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో కాంగ్రెస్ సర్కార్ కొమరం భీమ్ జిల్లాను తీసివేయాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. జిల్లాను తీసి వేస్తే బిజెపి రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. ఆరు గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు నేలకు 2500, వృద్ధులకు 4000 పెన్షన్, నిరుద్యోగ యువతకు నెలకు 4000 రూపాయలు, విద్యార్థినిలకు స్కూటీలు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని,రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను తొలగించి బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వై కృష్ణకుమారి. మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి. అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి. జిల్లా కార్యదర్శి చేపూరి నవీన్ గౌడ్. 8వ వార్డు సభ్యులు చేపూరి లాస్య. నాయకులు శనిగారపు శ్రీనివాస్. దుర్గం వసంతరావు. నానవేణి రవి. కమ్మరి రవి తదిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన సర్పంచుల సంఘం అధ్యక్షుడు

**లోకేశ్వరం జనవరి 14 (ప్రజాజ్యోతి) :** నూతనంగా కొలువుదీరిన సర్పంచ్ల పాలకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకాగా తీపి కబురు అందించింది గ్రామాల్లో మౌలిక వసతులు డ్రైనేజీ పారిశుద్ధ్యం వీధి దీపాలు సైతం ఎప్పటికప్పుడు పనులు చేయడానికి ఈ నిధులు ఉపయోగపడతాయని సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు భుజంగరావు అన్నారు నిధులు విడుదల పట్ల లోకేశ్వరం మండల సర్పంచ్ల సంఘం వర్షం వ్యక్తం చేశారు.

# మిత్ర బృందం - ఆత్మీయ సన్మానం



**మామడ జనవరి 15 (ప్రజా జ్యోతి) :** ఇటీవలే జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోన్కల్ గ్రామ వార్డు మెంబర్ గా గెలుపొందిన సుధార్ రెడ్డి నీ తమ మిత్రబృందం పూల బొకేతో సన్మానించారు. తమ స్నేహితుల్లో ఒకడిగా ఉంటూ గ్రామంలో గత కొద్ది సంవత్సరాలుగా తన వంతుగా సేవలందిస్తున్నందుకు సుధాకర్ రెడ్డి నీ తమ మిత్రబృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ యం.సతీష్ కుమార్, జూనియర్ కాలేజ్ లెక్చర్ శ్రీనివాస్, డి ఎస్ వో కిరణ్కుమార్, ఆర్‌టిసి కండక్టర్ టీ.రాం ప్రసాద్, కొత్తోళ్ల రాజేందర్ ఉన్నారు.

# జిల్లా ఎస్పీకి బాసర దేవాలయ ఆహ్వానం

- వసంత పంచమి సందర్భంగా జిల్లా ఎస్పీని ఆహ్వానించిన బాసర ఆలయ వేద పండితులు



**నిర్మల్, జనవరి 14 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా బాసరలో ఈ నెల 23వ తేదీ న వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ వేద పండితులు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వసంత పంచమి రోజున పెద్ద సంఖ్యలో బాసర ఆలయానికి భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలు సజావుగా ఉండేందుకు ఆలయ పరిసరాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని కోరారు.దీనికి స్పందించిన జిల్లా ఎస్పీ, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణతో పాటు తగిన సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించి పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపడతామని హామీ ఇచ్చారు.

# బండారి రవీందర్ జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ

- 50 పెదకుటుంబాలకు దుప్పట్ల ఎర్వాచింతల్ గ్రామంలో పంపిణీ





**ఖానాపూర్ జనవరి 14 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలం ఎర్వచింతల్ గ్రామంలో గతేడా డిసెంబర్లో మరణించిన బండారి రవీందర్ జ్ఞాపకార్థం ఎస్సీ కాలనీలో శాంతినికేతన్ డిసెబుల్డ్ స్కూల్,జిల్లా అవాల్ సంస్థ సీఈఓ బండారి రమేష్ ఆద్వర్యంలో బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రస్తుత గ్రామ సర్పంచ్ బండారి పుష్ప,రవీందర్ ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులతో కలిసి సేవా కార్యక్రమంగా చలికాలం కావడంతో సుమారు 50 కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ బండారి పుష్ప - రవీందర్ లు గతంలో ఎంపీటీసీగా సేవలందించారు ఈ సంధర్భంగా బండారి రవీందర్ సేవలను కాలనీ వాసులు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బండారి వంశీ,శివ,ఉప సర్పంచ్ విజయ ఫకీర్ సింగ్,మాజీ సర్పంచ్ కోడారి గోపాల్ ,మాజీ వైస్ ఎంపీపీ వాల్ సింగ్,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్,డిఫెన్స్ అకాడమి బాధ్యులు బండారి సత్తన్న,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బిక్కు నాయక్,ఐకేపీ విఓఏ రవీందర్,వార్డు సభ్యులు రాజన్న,రాజేందర్ లక్ష్మిరాజం పీర్యా,గ్రామస్థులు రాజన్న,లింగన్న,ధర్మన్న,రాజా రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యే పరమావధి వెంటనే బోరింగ్ రిపేర్ చేయించిన సర్పంచ్ మాన్కు





**తిర్యాణి, జనవరి 14 (ప్రజా జ్యోతి) :** తిర్యాణి మండల కేంద్రంలోని కన్నెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల సమ్మక్క కాలనీ, సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీలోని చేతి పంపు గత కొన్ని రోజులుగా మరమ్మత్తుకు గురికావడంతో గ్రామస్థులు, వ్యవసాయ కూలీలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామస్థులు స్థానిక సర్పంచ్ తుమ్రం మాన్కు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించారు. ప్రత్యేక చొరవ తీసుకున్న సర్పంచ్, వెంటనే మెకానిక్కులను పిలిపించి చేతి పంపుకు మరమ్మత్తులు చేయించారు. దీంతో గ్రామంలో తాగునీటి సరఫరా పునరుద్ధరించబడటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా చూడటమే తమ ప్రాధాన్యత అని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. తమ సమస్యపై సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించిన సర్పంచ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వాట్సాప్‌కి వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దు



**జన్నారం,జనవరి14(ప్రజాజ్యోతి) :** జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష ఆదేశాల మేరకు బుధవారం రోజున మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద హెడ్ కానిస్టేబుల్ గోవింద్ మరియు కానిస్టేబుల్ శ్రీనివాస్‌లు సైబర్ క్రైమ్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఈ కాలంతో వాట్సాప్ గ్రూప్ లలో వచ్చే లింకులను ఓపెన్ చేయకూడదని, అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి చెప్పే మాటలను నమ్మి మోసపోకూడదని అన్నారు. యువత గంజాయికి బానిసకా వద్దని గంజాయి పై సమాచారం తెలిస్తే మాకు సమాచారం అందించాలని తెలిపారు అదే విధంగా ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్సు, సరైన ధ్రువీకరణ పత్రాలు మరియు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించే వాహనాలు నడపకూడదని,ముక్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు.

## ఖాజీపూర్ గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు

మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి14:
నారాయణపేట జిల్లా,మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో




ప్రజల సౌకర్యం మరియు భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ యం.సాయప్ప,ఉపసర్పంచ్ భీమమ్మ ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు అంతర్గత రహదారులపై కూడా వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో రాత్రి సమయంలో ప్రజలకు సౌకర్యం కలుగుతోంది.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని,ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ యం.సాయప్ప తెలిపారు.గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ సర్పంచ్‌కు ఖాజీపూర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోండి: ఎస్ఐ. ఏ నాగరాజు

చిన్నంబావి,జనవరి14 (ప్రజాజ్యోతి)




చిన్నంబావి మండల వ్యాప్తంగా ఉన్న 17 గ్రామ పంచాయతీల ప్రజలు సంక్రాంతి పండుగను ఆనందంగా,శాంతియుతంగా జరుపుకోవాలని చిన్నంబావి ఎస్ ఐ, ఏ నాగరాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి అంటే గాలిపటాల సంబరమని పేర్కొన్న ఆయన, గాలిపటాలు ఎగరవేసే సమయంలో కరెంటు వైర్లు, విద్యుత్ స్తంభాలు, ఎత్తయిన చెట్లు, భవనాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలు ఎత్తైన భవనాలపై నుంచి గాలిపటాలు ఎగరవేసేటప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు.ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా (నైలాన్ దారం) ప్రాణాంతకమని, దీని వలన మనుషులు, పక్షులు ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు. నిషేధిత నైలాన్ దారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని హెచ్చరించారు.మండల ప్రజలందరూ భద్రతా నియమాలు పాటిస్తూ సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎస్సై కోరారు.

## పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలి

### ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, జనవరి 14ప్రజా జ్యోతి:
పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా జ్యోతి నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసారు.అనంతరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ,దినపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు.క్యాలెండర్ కేవలం తేదీలు చూపించడానికే కాకుండా పండుగలను,జాతీయ దినాలను గుర్తు చేసేలా పనిచేస్తాయని ప్రభుత్వ అంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ప్రభుత్వానికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి ఆర్ సి ఇంచార్జ్ అబ్దుల్ హమీద్ ఖాన్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నిజమోద్దీన్,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయా గ్రామ పెద్దలు కొంకల మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్,ఇతర గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బొగ్గు కురుమయ్య

చిన్నంబావి,జనవరి 14 (ప్రజాజ్యోతి)
చిన్నంబావి మండల పరిధిలోని ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ



పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య తెలిపారు.సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యశీగా.కరెంట్,వైర్లు,విద్యుత్ స్తంభాలు,ఎత్తయిన చెట్లు,భవనాల వద్ద గాలిపటాలు ఎగరవేయకూడదని తెలిపారు. చిన్నపిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు.మండల ప్రజలు పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని కోరుతూ బొగ్గు కురుమయ్య శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ జనవరి 14 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ పట్టణంలో శ్రీ గోదా దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న



హర్షవర్ధన్ రెడ్డికి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొల్లాపూర్ పట్టణ వీధులలో మోటార్ బైక్ ర్యాలీ ని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా నిర్వహించి శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం జరుగుతున్న శ్రీరామాలయ దేవాలయమునకు అలాగే శ్రీ మాధవస్వామి దేవాలయము నకు తోడుండి తీసుకువెళ్లారు.అనంతరం శ్రీ రామ ఆలయం లో అర్చకులు రాఘవేంద్ర శర్మ, అలాగే శ్రీ మాధవ స్వామి దేవాలయ ఆవరణ లో అర్చకులు దుర్గి సుబ్బరాయ శర్మ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం లో హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవము అనంతరం అర్చకులు రాఘవేంద్ర శర్మ అలాగే దుర్గి సుబ్బరాయ శర్మలు కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి అమ్మ వారి ఆశీస్సులను తీర్థప్రసాదాలను అందించారు. శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం లో పాల్గొనడానికి వచ్చిన కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్ష వర్ధన్ రెడ్డి కి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భం గా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాంత ప్రజలు ప్రశాంతం గా ఆరోగ్యం గఅష్టశ్వర్యాలతో పిల్లా పాపలతో జీవించాలని దీవించమని అమ్మవారి ని వేడుకున్నట్లు తెలియజేశారు.

## మార్చాల గ్రామంలో ఘనంగా ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు

కల్వకుర్తి, జనవరి 14( ప్రజా జ్యోతి):
కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా శ్రీ



త్రికుట వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు మొదటి బహుమతి 3000/- రూపాయల తో పాటు ఒక పట్టుచీర, రెండవ బహుమతి 2000/- రూపాయలతో పాటు ఒక పట్టు చీర, మరో 5 బహుమతులు పట్టుచీరలు ఉప్పల అనిల్ అందజేశారు, అదేవిధంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళలకు సర్పంచ్ కృష్ణారెడ్డి, చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని భగవంతుని కోరుకున్నానని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిజాముద్దీన్, మాజీ సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ మదన్మోహన్రావు, మాజీ వార్డు సభ్యులు పురం రాంరెడ్డి, వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, బిజినపల్లి బాలరాజు, డొక్క మల్లేష్, సికిందర్, యువ నాయకులు తాండ్ర తిరుపతయ్య, వట్టేపు శ్రీను, మార్చాల




ఆంజనేయులు, శ్రీను, గుండమోని పాండు, పెరుమాళ్ళ రమేష్, కృష్ణ ,మహేష్ పురుషోత్తం,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల ప్రజలకు భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు

చిన్నంబావి, జనవరి 14 (ప్రజాజ్యోతి)
చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే




గాలిపటాల సంబరం అని, ఆనందంతో పాటు భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గాలిపటాలు ఎగరవేసే సమయంలో కరెంటు వైర్లు, విద్యుత్ స్తంభాలు, ఎత్తయిన చెట్లు, బిల్డింగుల సమీపంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎత్తైన భవనాలపై నుంచి పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సందర్భాల్లో తల్లిదండ్రులు, పెద్దలు అప్రమత్తంగా ఉండి వారి సమక్షంలోనే గాలిపటాలు ఎగురవేయాలని అన్నారు.మండల వ్యాప్తంగా ప్రజలందరూ గాలిపటాలు ఎగరవేసే సమయంలో అవసరమైన భద్రతా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ సందర్భంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సుఖసంతోషాలతో జరుపుకోవాలని కురువ చిన్న మల్లయ్య ఆకాంక్షించారు.

## కొప్పునూర్‌లో వైభవంగా ముగ్గుల పోటీలు

### యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ విజేతలకు బహుమతులు అందజేసిన అతిథులు

చిన్నంబావి,జనవరి 14: (ప్రజాజ్యోతి)
సంక్రాంతి సంబరాల్లో భాగంగా వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం



కొప్పునూర్ గ్రామంలో ముగ్గుల పోటీలు సందడిగా సాగాయి. బుధవారం గ్రామ శ్రీ కృష్ణ దేవాలయ ప్రాంగణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. యాదవ సంఘం అధ్యక్షుడు బడికెల బాలు యాదవ్ (డైరెక్టర్ బాలు), ఉపాధ్యక్షుడు బన్నూరు శివ యాదవ్ మరియు సంఘ సభ్యుల ప్రత్యేక ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బిచ్చన్న, ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగా బీచుపల్లి యాదవ్ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. పోటీలలో మహిళలు, యువతులు పోటాపోటీగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగ చాముండేశ్వరి వెంకటయ్య,బడికెల సత్యనారాయణ మరియు మంచలకట్ట రాజు,కంది మద్దిలేటి,కాశన్న యాదవ్, బొంగు ఎల్లయ్య,యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మన సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అతిథులు కొనియాడారు.

## చిన్నమారూర్‌లో చెన్నకేశవ స్వామి,గోదాదేవి కళ్యాణ మహోత్సవం

### భక్తులను పరవశింపజేసిన దివ్య కళ్యాణ వేడుకలు

చిన్నంబావి,జనవరి 14 (ప్రజా జ్యోతి)
చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో చెన్నకేశవ స్వామి,గోదాదేవి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కర్ణం బ్రహ్మేష్




వారి కుటుంబం ఆధ్వర్యంలో, గ్రామ రైతు కమిటీ మరియు గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేశారు.పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ దివ్య కళ్యాణ వేడుకలు భక్తుల హృదయాలను పరవశింపజేశాయి. పాదప్రక్షాళనం, కన్యాదానం, జిలకర--బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటి శాస్త్రోక్త కైంకర్యాలు వేదమంత్రోచ్చారణల మధ్య అద్భుత వైభవంతో సాగాయి. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్ రావు పాల్గొని, దేశం.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో విరాజిల్లాలని స్వామివారిని భక్తిపూర్వకంగా ప్రార్థించారు. గ్రామ ప్రముఖుల సమక్షంలో నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, కర్ణం బ్రహ్మేష్, కర్ణం ప్రమీనయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, గోపి నాయుడు, వెంకటస్వామి, గూడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, దాడి శంకర్ రెడ్డి, బోయ మద్దిలేటి, గొల్ల మద్దిలేటి, మేడిపల్లి రవిరెడ్డి, దాసరి సుదర్శన్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మాయిపల్లి గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు...

### గాలి పటాలు ఎగరవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి: సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్

చిన్నంబావి, జనవరి 14 (ప్రజాజ్యోతి):
చిన్నంబావి మండల.పరిధిలోని.అమ్మాయిపల్లి గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా గ్రామ సర్పంచ్ మాదగోని



కవిత ప్రభంజన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ గాలిపటాల సంబరానికి ప్రతీకగా నిలుస్తుందని, అయితే ఆనందంతో పాటు భద్రత కూడా ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. గాలిపటాలు ఎగరవేసే సమయంలో కరెంటు వైర్లు, విద్యుత్ స్తంభాలు, ఎత్తయిన చెట్లు, భవనాల సమీపంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్న పిల్లలు ఎత్తైన భవనాలపై నుంచి గాలిపటాలు ఎగరవేసే సమయంలో తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు.ప్రమాదాలకు ఆస్కారం లేకుండా మండల వ్యాప్తంగా ప్రజలందరూ అవసరమైన భద్రతా చర్యలు పాటించాలని కోరారు.ఈ సందర్భంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరుతూ అమ్మాయిపల్లి గ్రామ ప్రజలకు సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## లావణ్య మృతికి కారణమైన ప్రదీప్ తేజను ఉరితీయాలి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 14:
జల్లాపురం గ్రామం అల్లంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం



జోగులంబ గద్వాల జిల్లా నివాసి అయిన డాక్టర్ లావణ్య మృతి చాలా బాధాకరమని ప్రేమ్ కుమార్ అన్నారు.బుధవారం రోజున లావణ్య కుటుంబాన్ని పరామర్శించిన సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ..లావణ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి ప్రేమ పేరు తో మోసపోయి ఆత్మహత్య చేసుకున్న డాక్టర్ లావణ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు లావణ్య మృతి కి కారణం అయిన ప్రదీప్ తేజను ఉరి తియ్యాలని ఇకపై ఇలాంటి ఘోర సంఘటలు జరగ కుండా ఉండాలి అంటే కటిన శిక్షలు అమలు చెయ్యాలని అన్నారు లావణ్య కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించాలని లావణ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని బిడ్డను కోల్పోయిన కుటుంబంను తక్షణమే ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి గవర్నమెంట్ జాబ్ ఇవ్వాలని ప్రణయ్ తేజ మెడికల్ రికాగ్నేషన్ రద్దు చెయ్యాలని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జర్నలిస్ట్ ల అక్రమ అరెస్ట్ లను ఖండించింది...

### టిడబ్ల్యూజేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.రామచంద్రయ్య...

కొల్లాపూర్ జనవరి 14 ప్రజా జ్యోతి:
రాష్ట్రంలో మీడియా సంస్థలపై జర్నలిస్టులపై పోలీసుల అక్రమ అరెస్టులు సరైన పద్ధతి కాదని కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న టిడబ్ల్యూఎఫ్ ఆఫీస్ భవనంలో ప్రెస్ మీట్ సమావేశంలో పాల్గొన్న టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్ రామచంద్రయ్య రాష్ట్రంలో మీడియా సంస్థలపై జరుగుతున్న దాడులను మరియు జర్నలిస్టుల పైన జరుగుతున్న దాడులను తీవ్రంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ సంగం తరపున తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టుల సంక్షేమ సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని చెప్పి అందరూ నాకు సమానత్వం అని చెప్పిన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనంతరం ఇలా రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు జరగడం బాధాకరం ఉంది అని మాట్లాడారు, కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు జర్నలిస్టులపై దాడులు చేయకూడదన్న అంశాలను ప్రస్తావిస్తున్న ఏదైనా తప్పు జరిగితే నోటీస్ ద్వారా సమాచారం ఇచ్చి అరెస్టు చేయాలని పేర్కొన్నది మీడియా సంస్థలు తప్పులు జరిగిన రాష్ట్ర ప్రభుత్వం మీడియా కౌన్సిల్ ఏర్పాటు చేసి తద్వారా సమస్య పరిష్కారం కోసం చూడాలన్న అంశాలను తెలంగాణ ప్రభుత్వం పెడచెవులు పెడుతుందన్న అంశాలు వెళ్లడవుతున్నది ఇప్పటికైనా ప్రభుత్వం మీడియా కౌన్సిల్ ఏర్పాటు చేసి వాటి ద్వారా జర్నలిస్టులపై వచ్చిన సమస్యలను మీడియా కౌన్సిల్ తెలియజేయాల్సిన బాధ్యత పోలీసు వర్గాలకున్నదన్నారు రాజ్యాంగపరంగా మీడియాకు కొన్ని పరిమితమైన హక్కులు కల్పించిన వాటిని తుంగలో తొక్కి రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ తమ వ్యవహార ధోరణి అనుచరిస్తున్నదని ఆయన దియబడ్డారు రాష్ట్రంలోముగ్గురుఎన్‌టీవీ (ఎన్. టీవీ) జర్నలిస్టులను అర్ధరాత్రి అరెస్ట్ చేయడాన్ని తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా పాలమూరు జిల్లా కన్వీనర్ అహ్మద్ పాష తీవ్రంగా ఖండించారు. ఇది రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛ మరియు ప్రజాస్వామ్య విలువలపై జరిగిన ప్రత్యక్ష మరియు ప్రమాదకరమైన దాడి గా అభివర్ణించారు. మీడియా కార్యాలయాల్లో పోలీస్ ల సోదాలు, జర్నలిస్ట్ ల పట్ల వ్యవహార శైలిని తీవ్రంగా తప్పు బట్టా రు. అరెస్ట్ చేసిన జర్నలిస్ట్ లను తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు..

# పట్ట పగలే దోపిడీలు చేసే అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

## రూ.16 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం

**హసన్ పర్తి, జనవరి 14 (ప్రజాజ్యోతి) :** పట్టపగలే ఇళ్ల తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను నేర పరిశోధన విభాగం, కేయూసీ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ.16 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వారి నుండి15 తులాల బంగారు ఆభరణాలు, 5.5 తులాల వెండి ఆభరణాలు స్వాదినం చేసుకున్నారు.అరెస్టు అయిన వారిలోఫెరోజ్ షేక్ (37), సుక్‌చంద్ (33), యామీన్ (36) లు ఉన్నారు. వీరంతా పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, ముర్షిదాబాద్ జిల్లా, ముజ్‌పార్ గ్రామానికి చెందినవారిగా గుర్తించారు.పరారీలో మరొక నిందితుడు ఫెరోజ్ షేక్ (24)ఉన్నట్టుగా పోలీసులు తెలిపారు. నిందితులు మద్యం, మత్తు పదార్థాలకు బానిసలై, సులభంగా డబ్బులు సంపాదించేందుకు పట్టపగలే ఇళ్ల తాళాలు పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాలు అపహరించి వాటిని అమ్ముకుంటూ విలాసాలకు అలవాటుపడ్డారు. వీరు గతంలో పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర రాష్ట్రాల్లో దొంగతనాలకు పాల్పడి పలు మార్లు అరెస్టై జైలు జీవితం గడిపారు. ఇటీవల విడుదలై మళ్లీ ముఠాగా ఏర్పడి తెలంగాణలో దొంగతనాలకు పథకం వేశారు. ఆ పథకం ప్రకారం గత నెల 17న హనుమకొండ పరిధిలోని పరిమళ కాలనీ, సప్తగిరి కాలనీల్లో రెండు ఇళ్లలో చోరీ చేశారు. మళ్లీ జనవరి 10న గోపాలపురం, శివసాయి కాలనీలో ఓ ఇంట్లో తాళం పగలగొట్టి 15 తులాల బంగారు, 5 తులాల వెండి ఆభరణాలు, నగదును దొంగిలించారు అని తెలిసింది. వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, డీసీపీ దారా కవిత పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలతో నిందితుల ఆచూకీ కనుగొని, కేయూసీ జంక్షన్ వద్ద వాహన తనిఖీల సమయంలో వారిని పట్టుకున్నారు. విచారణలో వారు చేసిన నేరాలను ఒప్పుకోవడంతో బంగారు, వెండి ఆభరణాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల అరెస్టులో ప్రతిభ చూపిన అధికారులను వరంగల్ పోలీసు కమిషనర్ అభినందించారు.






# హసన్‌పర్తి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

- పాల వ్యాపారి కుశుడు మృతి
- మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా





**హసన్‌పర్తి, జనవరి 14 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హసన్‌పర్తి--గంటూర్‌పల్లి మార్గంలోని జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న వంతెన వద్ద శుక్రవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. రోడ్డు నిర్మాణ పనుల కోసం ఉపయోగిస్తున్న టిప్పర్ వాహనం వేగంగా దూసుకొచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదంలో ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన పాల వ్యాపారి ఈర కుశుడు (38) మృతి చెందాడు. ప్రమాదం తీవ్రతకు అతని మృతదేహం పూర్తిగా ఛిద్రమైపోయి, గుర్తుపట్టలేనంతగా మారింది. కుశుడు హసన్‌పర్తి, గంటూర్‌పల్లి, కేశవాపూర్ గ్రామాల్లో పాల వ్యాపారిగా సుపరిచితుడు. ఈ ఘటన సమాచారం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు రహదారిపైకి వచ్చి ఆందోళనకు దిగారు. మృతుడి భార్య స్నేహ తన ఎనిమిది నెలల పాపతో పాటు కుమార్తె, కుమారుడిని తీసుకుని తమకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టింది. ఆమెకు మద్దతుగా స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు ధర్నాలో పాల్గొన్నారు. హనుమకొండ-కరీంనగర్ ప్రధాన రహదారిపై సుమారు రెండు గంటలపాటు ధర్నా కొనసాగడంతో ఎర్రగట్టు గుట్ట నుంచి ఎల్లాపూర్ వరకు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రహదారి నిర్మాణ సంస్థ నిర్లక్ష్యానికి బాధ్యులని ఆందోళనకారులు ఆరోపించారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. స్థానిక ఎస్సైలు దేవేందర్, రవికుమార్ లు తమ సిబ్బందితో కలిసి ధర్నా విరమింపజేయాలని ప్రయత్నించారు. న్యాయం జరిగేంత వరకు ధర్నాను విరమించేది లేదని ఆందోళనకారులు మొండికేశారు.

ఈ సంఘటన సమాచారంతో కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తమ పరిధిలోని సీఐలు పుల్యాల కిషన్, సుంకరి రవికుమార్ లతో రంగ ప్రవేశం చేసి మృతుడి కుటుంబానికి తగు న్యాయం చేస్తామని, తమపై నమ్మకం ఉంచి ధర్నా విరమించాలని, మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. మృతుడికి భార్య స్నేహతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు

– గోదాదేవి కళ్యాణంలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జనవరి 14 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో బోగి పండుగ సందర్భంగా జరిగిన గోదా దేవి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తిరుమలయపల్లి గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు అభయ ఆయురారోగ్యాలు భోగాభాగ్యాలతో తులతూగేల దీవించమని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, స్థానిక సర్పంచ్ బరిగేలా బాబు, మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ నాయకులు అయిన సంకినేని ఎల్లస్వామి, స్థానిక నాయకులు అయిన గుడి యుగేందర్ రెడ్డి, జీనుగు సోమిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, దొతరబోయిన ఆంజియ్య, గజవెల్లి రాజు, దోమల నవీన్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దారుణ్యంతో పాటు మానసిక ఉల్లాసం- శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి జనవరి 14 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో స్థానిక యువత వినతి మేరకు క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, స్థానిక సర్పంచ్ బరిగేలా బాబు, మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్,మండల పార్టీ నాయకులు అయిన సంకినేని ఎల్లస్వామి,చిలువేరు సాయి స్థానిక నాయకులు అయిన గుడి యుగేందర్ రెడ్డి మచ్చ రాజు గజవెల్లి రాజు ముత్యాలా రమేష్, దోమల నవీన్ వశపాక విజయ్ వశపాక మధు ఉప్పాల అశోక్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు బట్టల పంపిణీ








**ములుగు జనవరి 13 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా ములుగు మండలం జగ్గన్నగూడెం బోడ రామయ్య గడ్డ గుత్తి కోయ గూడెంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (స్టేట్ బ్రాంచ్)అధ్యక్షుడు జిష్ణు దేవ్ వర్మ సూచనల మేరకు ములుగు జిల్లా కలెక్టర్ ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు దివాకర సూచన మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో అభయ ఫౌండేషన్ అందించిన దుస్తులను 20 కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ జి.శ్రీనివాస్,కోశాధికారి ఎస్.సతీష్,కార్యదర్శి సిహెచ్. రమేష్ ములుగు జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడు జి.మహిపాల్ రెడ్డి, ములుగు జిల్లా వాలెంటీర్స్ ఎస్.రవీందర్ రెడ్డి,పింగిలి నాగరాజు. సర్పంచ్ ఈక కుమార్, గూడెం పెద్ద మాడవి లింగమూర్తిలతో గూడెంలో నివసిస్తున్న గుత్తి కోయలకు కుర్తాలు, పెట్టికోట్లు, బ్లౌజ్‌లు దుప్పట్లు, షార్టు, పైజా మాలు, ఫ్యాంటు, షర్టులు, ఇతర రకాల దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు చైర్మన్ డాక్టర్ అల్లెం అప్పయ్య మాట్లాడుతూ..రెడ్ క్రాస్ సంస్థ గుత్తి కోయ గూడాలను అభివృద్ధి చేసే దిశలో వారికి అవసరమైన సామాగ్రిని వస్తువులను అందజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చలికాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి వివరించారు. అనారోగ్యంగా ఉన్న మహిళను పరీక్షించి త్వరగా ఆసుపత్రికి తీసుకుపోయి చికిత్స అందజేయాలని గూడెం పెద్దకు తెలియజేసి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులతోపాటు గుత్తికోయగూడెం సంఘం పెద్దలు,గుత్తి కోయవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న మేడారానికి ముఖ్య మంత్రి, మంత్రుల రాక

- భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- 19న మేడారం గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం
- ముఖ్యమంత్రి రాకకోసం సన్నాహాల్లో జిల్లా యంత్రాంగం
- పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ఈనెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు మేడారానికి రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం మేడారం హరిత హోటల్‌లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పిఓ చిత్రమిశ్రా,జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ముఖ్యమంత్రి మేడారం చేరుకున్న అనంతరం అక్కడే బస చేయనున్నారని,19న శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.18న రాష్ట్ర స్థాయి యంత్రాంగం మొత్తం మేడారం లోనే ఉండనున్నందున,ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని జిల్లాకు మంచిపేరు తీసుకు రావాలని అధికారులను కోరారు.18వ తేది ఆదివారం కావడం,పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ముగియడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని,ఆదృష్టితో ముఖ్య మంత్రి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో సహకరిస్తున్న జిల్లా అధికారులు,వారిబృందాలకు,జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రి సీతక్క తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ప్రోటోకాల్, బందోబస్త్,వసతిసాంస్కృతిక కార్యక్రమాలు,జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హెలిప్యాడ్ నిర్వహణ పనులను ఆర్ అండ్ బీ శాఖకు అప్పగించారు. మేడారం జాతరతో పాటు గద్దెల ప్రాంగణ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీపీఓను ఆదేశించారు. ముఖ్యమంత్రి,వీఐపీ ప్రోటో కాల్ బాధ్యతలను ఆర్డీఓ వెంకటేష్ కు అప్పగించారు. ముఖ్యమంత్రి నిర్వహించే బహిరంగ సభకు జిల్లాలో ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపారు. అలాగే ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ధింసా, కోయ,గుస్సాడి,కొమ్ము కోయ తదితర సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి భద్రత,రూట్ మ్యాప్,పార్కింగ్,గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ పర్యవేక్షించనున్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జీ,సంపత్ రావు,ఆర్డీఓ వెంకటేష్,జిల్లా అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హసన్‌పర్తి వాకర్స్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**హసన్‌పర్తి, జనవరి 14 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి పెద్ద చెరువు వాకర్స్ సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను పాపిశెట్టి వెంకటేశం నిర్వహించారు. సంఘ గౌరవాధ్యక్షులుగా ఆకుతోట రమేష్, అధ్యక్షులుగా ఆరెల్లి వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా సాయిని రామరాజు, శీలం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పర్ష సతీష్‌ను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా గరిగ వెంకటేశ్వర్లు, వేల్పుల సంపత్, కోశాధికారిగా కోడల మురళి ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఉప్పుల రాజు, వెలిగేటి సాంబయ్య, చెంగిలి సురేష్, పోతరాజు ప్రభాకర్, ఓదెల రమేష్ ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా పాపిశెట్టి వెంకటేశం, రేబెల్లి ఓం ప్రకాష్‌లను నియమించారు. నూతన కార్యవర్గ సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## అరెస్టు చేసిన జర్నలిస్టుల వెంటనే విడుదల చేయాలి

– టిడబ్లుజేఎఫ్ డిమాండ్



**హనుమకొండ, జనవరి 14 (ప్రజాజ్యోతి) :** ఎన్‌టివి ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు పరిపూర్ణ చారి, సుధీర్‌లను వెంటనే విడుదల చేయాలని టిడబ్లుజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ వలి డిమాండ్ చేశారు. బుధవారం సయ్యద్ వలి ఓ ప్రకటన విడుదల చేశారు. ఐదురోజుల క్రితం ప్రసారమైన వార్త పై సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు పూర్తి కాగానే జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైనది కాదని తీవ్రంగా ఖండించారు. సిట్ విచారణ పూర్తి చేయకుండా, నిజాలు తేల్చకుండా ఈ చర్య రాష్ట్ర ప్రభుత్వానికి మచ్చ గుర్తుగా మారుతోందని అన్నారు. మంగళవారం సాయంత్రం ఎన్‌టివి యాజమాన్యం క్షమాపణ కోరినా, పోలీసులు జర్నలిస్టులను అరెస్టు చేసి అరెస్టు చూపకుండా, వారిని ఎక్కడ ఉంచారో చెప్పకుండా దాచిపెట్టడం దారుణమని సయ్యద్ వలి ఆక్షేపించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా మధుకర్



**ఆత్మకూర్, జనవరి 14 (ప్రజాజ్యోతి) :** యాదవ మహాసభ ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా మధుకర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శిగా మాదం శ్రవణ్ యాదవ్ లను నియమిస్తూ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు దేవనబోయిన కుమార్ యాదవ్ పరకాల నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు ఒడిదెల మల్లయ్య యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మధుకర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రవణ్ యాదవ్ మాట్లాడుతూ.. తమపై నమ్మకముతో ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడికి నియోజకవర్గం అధ్యక్షుడికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. యాదవ కులాభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బాల్య మిత్రులు



**ఆత్మకూర్, జనవరి 14 (ప్రజాజ్యోతి) :** మండలంలోని నీరుకుల్ల గ్రామానికి చెందిన బండి సార మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా అతని కుమారుడు బండి చిరంజీవితో చదువుకున్న బాల్య స్నేహితులు విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని బుధవారం సందర్శించి ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పసుల మహేష్, ఓదెల శ్రీను, ఎగిత దిలీప్, కందకట్ల రాజేందర్, తదితరులు ఉన్నారు.

## చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి జనవరి 14 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రామారపు యాకయ్య కుటుంబాన్ని బుధ వారం పరామర్శించి వారి కుటుంబానికి పదవ తరగతి చదువుకున్న తోటి స్నేహితులు 37,000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులైనా ఎనబోతుల విజయకుమార్, నేరెళ్ళ సురేష్, బత్తిని రాజేష్, కీసరీ రాజు , రామారపు సంజీవ, రాగి విష్ణు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి యాకయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన - ఎస్ఐ సాయిబాబు




**వర్ధన్నపేట జనవరి 13, ప్రజాజ్యోతి :** వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్ఐ సాయిబాబు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ ద్వారా మాట్లాడటం, వాహనాల పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. అలాగే మైనర్ పిల్లలకు బైక్‌లు ఇవ్వడం మరో ప్రమాదకర ధోరణిగా మారిందని, దీంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. ప్రజలు రోడ్డు నియమాలు పాటిస్తే ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ప్రమాదాలను తగ్గించుకోవచ్చని సూచించారు.

## బాధిత కుటుంబనికి అండగా ఎస్అర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జనవరి 14 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం దుబ్బ తండా గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేదావత్ విజయ్ తల్లి అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివాదేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు అయిన లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ సంకినేని ఎల్లస్వామి,స్థానిక మాజీ సర్పంచ్ దేదావత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు జగన్ దేదావత్ మేగ్య దేదావత్ రవిదేదావత్ హరి దేదావత్ సుమన్ దేదావత్ మంగీలాలు దేదావత్ వినోద్ కుమార్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో ఘనంగా భోగి వేడుకలు

వేడుకలలో పాల్గొన్న వార్డు ప్రజలు,మహిళలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 14 (ప్రజాజ్యోతి) :** సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు దారోజు భాగ్యరాజ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం సంక్రాంతి పండగను పురస్కరించుకొని భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భోగి వేడుకలను ప్రారంభించారు.అనంతరం భోగిమంటల చుట్టూ తిరుగుతూ వార్డు ప్రజలు, మహిళలు, చిన్నారులు,యువత సందడి చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చెడు ఆలోచనలు, పీడలన్ని భోగిమంటల్లో కలిసిపోవాలని అన్నారు.అందరికీ అన్ని శుభాలు జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ షేక్ గౌస్,ఎర్ర పృథ్వి రెడ్డి,కమతం శ్రీకాంత్,కమతం ప్రశాంత్,బన్నీ,పురుషోత్తం,సరిత,నవ్య,శ్రీలత,ఉమా,జ్యోతి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవరం ఆలయాన్ని సందర్శించిన రాజమండ్రి న్యాయమూర్తి



**కోదాడ రూరల్. జనవరి 14 (ప్రజాజ్యోతి) :** కోదాడ మండల పరిధి ఎర్రవరం దూలగుట్ట పై వేంచేసియున్న బాల ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని బుధవారం ఆంధ్ర రాష్ట్రం రాజమండ్రి కి చెందిన సీనియర్ సివిల్ జడ్జ్ కర్రి ప్రకాష్ సత్యప్రియ దంపతులు సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారుఆలయ నిత్య అన్నదానానికి 25 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు అనంతరం ఆలయ కమిటీ వారు వారిని జ్ఞాపికతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కర్రి నిఖిల, శ్రీ ఉదయ పద్మిని, ఆలయ కోర్ కమిటీ సభ్యులు భాషబోయిన భాస్కర్ రావు కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్మజాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను



**గుండాల, జనవరి 13 (ప్రజా జ్యోతి) :** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ మకర సంక్రాంతిని పురస్కరించుకుని గుండాల మండలంలోని వెల్మజాల గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను గ్రామ ప్రజలకు,రైతు సోదరులకు హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,భోగి, సంక్రాంతి,కనుమ పండుగలు ప్రతి ఇంటిని పాడిపంటలతో,సిరిసంపదలతో నింపాలని ఆకాంక్షించారు.రైతుల కష్టం ఫలించి, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని తన ఆకాంక్షగా తెలిపారు.వెల్మజాల గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.ప్రజలందరూ ఈ పండుగను కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి ఆనందంగా, భద్రంగా జరుపుకోవాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## కోదాడ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు - బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ రూరల్. జనవరి 14. (ప్రజాజ్యోతి) :** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ, మకర సంక్రాంతిని పురస్కరించుకుని కోదాడ మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ నియోజకవర్గ ప్రజలకు, రైతు సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ప్రతి ఇంటిలో పాడిపంటలతో, సిరిసంపదలతో నిండాలని ఆకాంక్షించారు. రైతుల కష్టం ఫలించి, ప్రతి ముఖంలో ఆనందం చూడాలన్నదే తన కోరికని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరుకున్నారు. ప్రజలందరూ ఈ పండుగను కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి ఉత్సాహంగా, భద్రంగా జరుపుకోవాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా గౌడ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు జనవరి 14 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అమ్మన బోల్ గ్రామంలో గౌడ యువజన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను యువ నాయకులు బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ యువత ఐక్యమత్యంతో ముందుకు సాగి సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కుల బాంధవ్యాలను పటిష్టం చేసుకుంటూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ల పంపిణీ

కొల్లూరు గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి



**ఆలేరు జనవరి 14 (ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్లు గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు అవసరమన్నారు. క్రీడలతో మనిషికి మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్క యువత క్రీడలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాజుల దశరథ, గ్యాధపక మల్లేష్ ,గాజుల కర్ణాకర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు సన్మానం



**ఆలేరు జనవరి 14(ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మామిడి నరసమ్మ , అబిద్ నగర్ సర్పంచ్ నాయిని అమరావతి లకు గౌడ సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోల కృష్ణ, కృష్ణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణంరాజు, గౌడ సంఘం నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాసాన్‌పల్లిలో సంక్రాంతి సందడి


– ముగ్గుల పోటీల విజేతలకు ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు




**గుండాల, జనవరి 14(ప్రజా జ్యోతి) :** గుండాల మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ పంగ జయసుధ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. బుధవారం జరిగిన ఈ పోటీలను సర్పంచ్ పంగ జయసుధ సతీష్ రెడ్డి స్వయంగా తిలకించారు.గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించిన ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.మొదటి విజేతకు రూ.3,000, రెండో విజేతకు రూ.2,000, మూడో విజేతకు రూ.1,000 నగదుతో పాటు షీల్డ్‌లను పంగ శ్రీధర్ రెడ్డి, పంగ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.బహుమతి ప్రదానోత్సవం అనంతరం సర్పంచ్ పంగ జయసుధ సతీష్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామీణ సంప్రదాయాలను కాపాడే పండుగే సంక్రాంతి అని పేర్కొన్నారు.పోటీల్లో పాల్గొన్న మహిళా సోదరీమణులకు, గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పేదలకు వరం 'గృహజ్యోతి'పథకం

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్



**తుంగతుర్తి,జనవరి 14,(ప్రజా జ్యోతి) :** గృహ జ్యోతి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత పథకం ప్రారంభించి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గృహ జ్యోతి లబ్ధి దారులకు వారి పేర్లతో వ్యక్తిగతంగా బుధవారం లేఖలు రాశారు. దీనిలో భాగంగా తూర్పుగూడెం గ్రామంలో గృహ జ్యోతి పథకం లేఖలను లబ్ధిదారులకు టీజీ ఎస్పీడీసీఎల్ సిబ్బంది,సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీనివాస్,ఉప సర్పంచ్ కన్నెబోయిన కళ్యాణ్ వార్డ్ మెంబర్ లు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలో ఒకటైన గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించి మధ్య తరగతి కుటుంబాలకు, పేదలకు ఆర్థిక పరమైన వెసులుబాటు కలిగించిన ప్రజా ప్రభుత్వం.. రాష్ట్ర వ్యాప్తంగా 52,82, 498 కుటుంబాలు లబ్ధి పొందుతు న్నారు. ఒక్క తూర్పు గూడెం గ్రామంలో గృహ జ్యోతి పథకం ద్వారా 250 మం దికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని తెలిపారు. మహి ళలకు ఉచిత బస్ సౌకర్యం, 500 కే సిలిండర్, రేషన్ కార్డు, రైతు భరోసా,కళ్యాణ లక్ష్మి,రుణ మాఫీ ముఖ్యమంత్రి సహాయనిధి వంటి పథకాలు దేశం లోనే తెలంగాణ అదర్శ మని అన్నారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హజారి శ్రీనివాస్, గుండ గాని రమేష్, లింగంపల్లి హన్మంతు, కొమురెల్లి, గుండగాని మహేందర్, శ్రీకాంత్, క్రాంతి కుమార్, సంకినేని రమేష్, గుండ్ల మణికంఠ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు



**చివ్వెంల జనవరి 14(ప్రజాజ్యోతి) :** చివ్వెంల మండలం గుంజలూరు గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో గృహజ్యోతి పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించి, లబ్ధిదారులకు సంబంధించిన వివరాలతో కూడిన ప్రచార పత్రాలను పంపిణీ చేశారు.పథకం ద్వారా పేద,మధ్యతరగతి కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గి ఆర్థికంగా ఊరట లభిస్తుందని సర్పంచ్ తెలిపారు.

ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన ఈ పథకానికి అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవా లని, అవసరమైన పత్రాలతో గ్రామ పంచాయతీ కార్యాల యాన్ని సంప్రదించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా గ్రామపంచాయతీ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పావని మహేష్, మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య గౌడ్, వార్డ్ మెంబర్స్ కొనకంచి మల్లయ్య, కొప్పు సైదులు, బొల్లికొండ దుర్గయ్య, జూనియర్ లైన్మెన్ దొనకొండ సైదులు, మురళీ, కొప్పు భద్రాద్రి, యక్కటి శ్యామ్ సుందర్ రెడ్డి, జటంగి సైదులు, బొల్లికొండ శరత్,కొప్పు కృష్ణమూర్తి, కొప్పు శ్రీనివాస్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గం ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

– నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి – కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ రూరల్.జనవరి 14(ప్రజాజ్యోతి) :** కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి 2026 సంక్రాంతి సందర్భంగా కోదాడ నియోజకవర్గ ప్రజలందరికీ మరియు నా రైతు సోదరులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. ఈ 'మకర సంక్రాంతి' మీ అందరి జీవితాల్లో కొత్త కాంతిని, ప్రతి ఇంటా పాడిపంటలతో కూడిన సంపదను నింపాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలన్నారు. మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపి సుఖశాంతులతో జీవించాలని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ పండగలను జరుపుకోవాలన్నారు.ప్రధానంగా ఈ పండగ సందర్భంగా భోగి మంటలు,పతంగులు ఎగురవేసే ప్రతి ఒకరు జాగ్రత్తలు,నిబంధనలు పాటించాలని సూచించారు.

## వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి

– పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ



**భూదాన్ పోచంపల్లి, జనవరి 14 (ప్రజాజ్యోతి) :** మండలంలోని దంతూరు గ్రామంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బిల్లుల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ మాట్లాడుతూ, ఎంజిఎన్ఆర్ఈజీఎస్‌ను రద్దు చేసి తీసుకువచ్చిన ఈ పథకం వల్ల వ్యవసాయ కూలీలు, రైతాంగం తీవ్ర నష్టాలు ఎదుర్కొంటారని, వలసలు మళ్లీ పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు పోతగల్ల నర్సింహా, కొత్త బాబు యాదవ్, పందుల సత్తయ్య, గంగదారి రాములు, కొత్త సత్తయ్య, గోదాసు యాదయ్య, కమ్మలపల్లి బుచ్చయ్య, గంగదారి లింగుస్వామి, పాక నర్సింహా, ఉడుతల భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు



**తుంగతుర్తి, జనవరి 14,(ప్రజాజ్యోతి) :** తుంగతుర్తి మండల ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండాలని తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. భోగభాగ్యాలు అందించేది భోగి పండుగని, రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దమని, మండల రైతుల జీవితాల్లో సంక్రాంతి పండుగ కొత్త కాంతులు నింపాలని, ఆయురారోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్టు గుడిపాటి సైదులు ఆకాంక్షించారు.

## శివాలయంలో భోగి మంటలు

– చీకటిని దహించి కొత్త ఆశలకు దారి – గ్రామ పురోహితుడు కొంపల్లి కృష్ణశాస్త్రి



**గరిడేపల్లి,జనవరి 13(ప్రజా జ్యోతి) :** భోగి మంటలు చీకటిని దహించి,కొత్త ఆశలతో సువర్ణ భవిష్యత్తుకు తలపడే సంకేతం అని గ్రామ పురోహితుడు కొంపల్లి కృష్ణశాస్త్రి అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి శివాలయం ప్రాంగణంలో ఉదయం నుండి రంగులతీయన భోగి మంటలు వెలిగించబడ్డాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి పండుగ పాతది వెలిగించి కొత్త ఆశకు స్వాగతం పలుకుతుంది అని అన్నారు.పండుగ ముందు రోజు నుండి ప్రాంతీయ ప్రజలు పాత వస్తువులు,పాత దుస్తులు,ఉప యోగ రహిత సామాన్లను మంటల లో వేసి,కొత్త ఆశలతో ఉత్సవాన్ని ప్రారంభించారు.ఈ సాంప్రదాయాన్ని ఉత్సాహంగా పాటిస్తూ పండుగ సందర్భంగా శివాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డా యి అని తెలిపారు భక్తులు మంటల చుట్టూ చేరి దేవుని ఆశీస్సులు తీసుకోవడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.స్థాని కులు భోగి మంటలు పాత ఆలోచనలు,పాత వాదనలు,పాత సమస్యలను దూరం చేయడమే కాకుండా,కొత్త ఉత్సాహాన్ని, సానుకూలతను కలిగించే చిహ్నంగా భావిస్తున్నారనీ అన్నారు. ప్రాంతీయ పర్యావరణ అధికారులు ప్లాస్టిక్,టైర్లు వంటివి మంటల్లో కాల్చకుండా,మానవ ఆరోగ్యానికి హానికరమయ్యే ధూమ్రవాయువు నివారించేందుకు హితవు సూచనలు ఇచ్చారు.ప్రజల్లో ఈ సాంప్రదాయానికి ప్రతీకాత్మకమైన ఆనందం మరియు ఉత్సాహం కనిపించింది.స్థానిక వ్యాపారు లు,విందుల నిర్వాహకులు కూడా భోగి ఉత్సవాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భోగి పండుగ సంబరాలు పాతది వదిలి కొత్త ఆశకు స్వాగతం చెప్పే ఆత్మీయ సందేశంతో ముగిసాయి.

## భోగి సంబరాల్లో ఆడపడుచుల ముగ్గుల సందడి

– గ్రామ గ్రామాన భోగి వేడుకలు.. ముగ్గుల పోటీలతో కళ కళ

– నూతన సర్పంచుల చేరువతో భోగి పండుగకు గ్రామీణ శోభ





**తుంగతుర్తి, జనవరి 14,(ప్రజా జ్యోతి) :** తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలో భోగి పండుగను పురస్కరించుకొని నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఆడపడుచుల కోసం ముగ్గుల పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు గ్రామ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి సంప్రదాయ పండుగలు ఐక్యతను పెంపొందిస్తాయని, మహిళల ప్రతిభకు వేదికగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. ప్రజాపాలనలో ప్రతి వర్గానికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ సంప్రదాయాలు పండుగల నిర్వహణతో ప్రజలకు మరింత చేరువయ్యేలా పాలన సాగిస్తామని పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో నల్ల చట్టాల ప్రతులు దహనం



**నాంపల్లి,జనవరి,14(ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన కార్మిక, కర్షక, వ్యవసాయ చట్టాలు నష్టం చేసే విధంగా పార్లమెంటు సమావేశాల్లో నల్ల చట్టాలను తీసుకురావడం నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలో సీఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భోగిమంటల్లో నల్ల చట్టాల ప్రతులను వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఈ నల్ల చట్టాలు కార్మికులకు, రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తాయని మండిపడ్డారు. కార్మిక హక్కులను కాలరాసే ఈ చట్టాలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.2005లో యూపీఏ వన్ గవర్నమెంట్ లో 64 మంది వామపక్ష ఎంపీల పోరాటం ఫలితంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం వచ్చిందని ,ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం వి బి రామ్ జి నూతన చట్టం తెచ్చి వ్యవసాయ కార్మికులకు పనులు లేకుండా, వలసలు వెళ్లే విధంగా చట్టం రూపొందించారని, ప్రభుత్వం సహజ వనరుల ప్రైవేటుకరణ ఆపాలని ,కార్మికుల కనీస వేతనం 26వేలు అమలుపరచాలని, లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, సమ్మె హక్కు పోరాడే హక్కును , ఎనిమిది గంటల పని విధానాన్ని కాపాడుకోవడం కోసం జరిగె ఉద్యమంలో ప్రజలంతా చదువుకోవాలి. ఈ కార్యక్రమంలో సీఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు కామనబోయిన ఈశ్వరయ్య, కోమల్ల వెంకటయ్య, శంకర్ లక్ష్మయ్య, సైదులు, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో భోగి సంబరాలు

రంగవల్లులు, పిండి వంటలతో పల్లెపండుగ కళ



నిజామాబాద్ రూరల్: జనవరి, 14 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో భోగి పండగను పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నుంచే పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు ఆనందోత్సాహాలతో తమ తమ ఇళ్ల వాకిళ్ల ముందు అందమైన ముగ్గులు వేసి భోగి పండగకు స్వాగతం పలికారు. ఎటు చూసినా రంగురంగుల రంగవల్లులు కనువిందు చేస్తూ పల్లెను పండుగ కళతో అలంకరించాయి.భోగి–సంక్రాంతి–కనుమగా కొనసాగే ఈ మూడు రోజుల పండుగలో భాగంగా ప్రతి ఇంటి ముందు వాకిట్లో సంప్రదాయంగా ముగ్గులు వేసి శుభ్రంగా, శోభాయమానంగా తీర్చిదిద్దారు. గ్రామమంతా ఒక పండుగ వేదికలా మారి సందడి నెలకొంది.ఇళ్లలో పిండి వంటల తయారీతో సందడి కనిపించింది. సకినాలు, అప్పలు, గారెలు, నువ్వుల లడ్డులు, కారపూస, చేగోడీలతో పాటు రుచికరమైన పిండి పదార్థాలు సిద్ధం చేసి ఇంటిల్లిపాది కలిసి ఆస్వాదించారు. పండుగ సందర్భంగా బంధుమిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతూ భోగి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.సిరికొండలో భోగి పండగ పల్లె సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచి, గ్రామాన్ని రంగులు–రుచులతో నింపింది.

# మత్తు పదార్థాలు కలిపి దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు

ముగ్గురు నిందితుల అరెస్ట్ నగదు, సెల్‌ఫోన్ల స్వాధీనం



నిజామాబాదు రూరల్: జనవరి, 14 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ 4 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాలు కలిపిన పానీయాలు తాగిపించి దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు. ఈ విషయాన్ని 4 టౌన్ ఎస్‌హెచ్‌ఓ సతీష్‌కుమార్, ఎస్‌ఐలు ఉదయ్‌కుమార్, సందీప్‌కుమార్ తెలిపారు.వారి వివరాల ప్రకారం.. శ్రీనివాస్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు (తేది: 17-12-2025) పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు రైస్ వ్యాపారం పేరుతో మాయ మాటలు చెప్పి, వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌లో ఫిర్యాదిదారుడికి తాగేందుకు ఇచ్చిన బీరులో మత్తు గోళీలు కలిపి తాగిపించారు. అనంతరం అతని వద్ద ఉన్న రెండు బంగారు ఉంగరాలు, ఒక బంగారు చైన్‌తో పాటు కొంత నగదును దొంగిలించారు.ఈ ఘటనపై సి ఆర్ నెంబర్ 458/2025 కింద కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టగా నిందితులైన బాత ప్రసాదం, నర్సింగారావు, రుద్రా యాదవ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో వారు నేరం ఒప్పుకున్నారని తెలిపారు. వారి వద్ద నుండి కొంత నగదు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఇంకా నిందితులు దొంగిలించిన సొమ్మును హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ గుప్తా వద్ద తాకట్టు పెట్టినట్లు కూడా విచారణలో వెల్లడైంది. గతంలో కూడా వీరు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు నేరాలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు వ్యాపారాల పేరుతో మాయ మాటలు చెప్పి ఇచ్చే పానీయాలు తాగకుండా అప్రమత్తంగా ఉండాలని, తమ విలువైన సొమ్ము కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ కానిస్టేబుళ్లు షేకర్, రమేష్, సనగేష్, ఏఎస్‌ఐ రవిందర్‌తో పాటు సిబ్బందిని అధికారులు అభినందించారు.

# పెద్ద వాల్గోట్‌లో అయ్యప్ప స్వామి అరకట్టు కార్యక్రమం

భక్తిశ్రద్ధలతో గ్రామంలో ఊరేగింపు



నిజామాబాద్ రూరల్: జనవరి, 14 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో బుధవారం పురోహితులు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అరకట్టు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేపట్టగా, గ్రామమంతా భక్తి మయ వాతావరణంతో నిండిపోయింది.అనంతరం గురుస్వామి మాట్లాడుతూ మకరజ్యోతి దర్శనాన్ని పురస్కరించుకొని ఈ అరకట్టు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అయ్యప్ప స్వామి నామస్మరణలతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నరసింగరావు, ఉపసర్పంచ్ రాములు, శ్రీకాంత్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, రవి రాజు తదితరులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుభిక్షం కలగాలని భక్తులు స్వామివారిని ప్రార్థించారు

# మురికి నీరు సమస్యను పరిష్కరించాలి



బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 14 నిజామాబాద్ జిల్లాభీమ్గల్ మున్సిపల్ ఆరవ వార్డులో మురికి నీటి సమస్యభీమ్గల్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో మురికి నీటి సమస్య రోజురోజుకు తీవ్రంగా మారుతోంది. ఎస్సీ వాడ నుంచి వెలువడుతున్న మురికి నీరు నివాస ప్రాంతాల గుండా ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మురికి నీటి దారిని సుభాష్ నగర్ బస్టాండ్ అవతల వైపు మళ్లించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న దారిలో మురికి నీరు ప్రవహించడంతో ఇళ్ల ముందు నిల్వ ఉండి చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని వాపోయారు.సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే మురికి నీటి కాలువను బస్టాండ్ వైపు మళ్లించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యను పట్టించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు ఎస్సి వాడ సంఘ సభ్యులకు కోరడం జరిగింది

# మాల మహానాడు మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

- అధ్యక్షులుగా పాశం చిన్న నర్సయ్య - ప్రధాన కార్యదర్శిగా జెగ్గ లక్ష్మణ్



ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 14 నిజామాబాద్ లో నిర్వహించిన నిర్వహించిన "మాల మహానాడు"కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం మండలాల వారీగా మండల కమిటీలను నియమించారు. నిజామాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు సఖి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇందల్వాయి మండల కమిటీ అధ్యక్ష,కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా పాశం చిన్న నర్సయ్య,ప్రధాన కార్యదర్శిగా జెగ్గ లక్ష్మణ్ లను నియమించారు.అనంతరం అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన వారికి నియామక పత్రాలు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పూజం వీరయ్య,కె.పి గంగారం,తుమ్మల నరేష్, పాశం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# బెల్లాల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు







బోధన్ జనవరి 14(ప్రజాజ్యోతి) బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు సర్పంచ్ రామావత్ రాజు, ఉపసర్పంచ్ జల్ల అన్నపూర్ణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ మహిళల కోసం ముగ్గుల పోటీలు, యువత కోసం వాలీబాల్ పోటీలు, మ్యూజికల్ చైర్ ఆటలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. పండుగ వాతావరణంతో గ్రామం కళకళలాడింది. సంక్రాంతి పండుగను గ్రామస్థులు ఐక్యతతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం హర్షణీయమని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ గంగాధర్, వార్డ్ మెంబర్లు సంక బాయ్, సతీష్, రూప్ సింగ్, మల్లేష్, సంగీత, కవిత పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు బుర్రిలక్ష్మణ్, శ్రీనివాస్, సమ్మయ్య, నాగులు, జాకీర్, లలిత, చందర్, లక్ష్మణ్, రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజా గౌడ్, భీమ్ సింగ్, స్వామి, సంతోష్, రఫీక్, సద్దాం, శ్రీనివాస్, లింగం తదితరులు హాజరయ్యారు.

# మున్సిపల్ రింగ్ లో దిగేది ఎవరు గెలిచేది ఎవరు?

- సభ్యత్వంలేక సతమాత మౌతున్న కొందరు!
- టిక్కెట్ వేటలో కొందరు చాయ్ బిస్కీట్ ఎరా
- ఎవరికీ దక్కునో వియ్యల వారి విందు
- ప్రచారం చేసా రిజర్వేషన్ ఏదో సుమ?





ఆర్మూర్,జనవరి 14(ప్రజాజ్యోతి) ఆర్మూర్, మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్నతరుణంలో ఆర్మూర్ మున్సిపల్ రింగ్ లో ఉండేదేవరు.?మున్సిపల్ కైవసం చేసుకోవలని పార్టీ లు వార్డు కౌన్సిలర్ లా కొరకు సర్వే లతో జల్లెడ పడుతున్నాయ్ ఒక పక్క పోటీ చేయాలంటే ముందుగా పార్టీ సభ్యత్వం కావాలి ఆలా లేకుంటే అభ్యర్థి కి టికెట్ అడిగే అర్హత ఉండదు పార్టీలో సభ్యత్వం ఉంటే ఆ ధైర్యం వేరు కొందరూ నాయకులు పార్టీలు మారారుకానీ సభ్యత్వాలు మార్చుకోలేదు మరి పార్టీలు పునరలోచన చేసుకోవాలి అలా జరిగితే మున్సిపల్ లో కొత్త మోకాలు చూసే అవకాశం లేక పోలేదు టికెట్ వేటలో కొందరు. చాయ్ బిస్కేట్ ఏర వేస్తున్నారట? ఎవరికి దక్కునో వియ్యల వారి విందు...దాదాపు పుర ఎన్నికల ఓటరు జాబితా సిందాం చేసారు. ఆర్మూర్ లో పోలింగ్ బూతులు కూడా పరిశీలన చేసారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అధికారులు సిద్ధంగా ఉన్నారు.నోటిఫికేషన్ వచ్చుడే తరువాయి ఆర్మూర్ లో ఎన్నికల సందడి రాబోతుంది మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే సత్తా ఉన్న నాయకులు ఇప్పటికి ఒక సరి వార్డులో ప్రచారం చేసుకున్నారు.కాని రిజర్వేషన్ ఎలా ఉండబోతుందో అని ఆశవహులు ఆలోచనలోపడ్డారు.ఎలగైన ఎక్కువ స్థానాలు గెలిచి మున్సిపల్ లో పాగా వేయాలని పలు పార్టీ లు ఎవరికీ వారే వ్యూహాలు వేస్తున్నారు. పార్టీ సభ్యత్వలను కూడా పార్టీలు పరిగణలోకి తీసుకోవాలని ఒకసారి అలోచించి నిర్ణయం తీసుకోవాలని పలువురు సీనియర్ నాయకులు వారి మనసులో మాట బయట పెట్టారు.

# సంక్రాంతి సందర్భంగా గాలిపటాల పంపిణీ కార్యక్రమం



బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ జనవరి 14 (ప్రజా జ్యోతి) బీర్కూర్ గ్రామం ఉపసర్పంచ్ పరమేష్ పంతులు ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా పిల్లలకు గాలిపటాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు గ్రామం లోని గాంధీ చౌక్ లో హనుమాన్ ఆలయం వద్ద ఉపసర్పంచ్ పరమేష్ పంతులు, గ్రామ వార్డు సభ్యులతో పిల్లలకు గాలిపటాలు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల విట్టల్ మాట్లాడుతూ ముందుగా బీర్కూర్ గ్రామ ప్రజలకు భోగి,కాంక్రంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు భోగి పండగ అంటే ఉన్న చల్లటి వాతావరణం నుండి వెచ్చదనం పొందడానికి ఇంట్లో పాత వస్తువులు తీసుకొచ్చి బోగిమంటలో వేసి వెచ్చదనాన్ని పొందుతారని అలాగే చిన్నపిల్లలకు ఇష్టమైన గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందాన్ని పొందుతారని అన్నారు. ఈ సంక్రాంతి పండగ సందర్భంగా ప్రతీ ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని పాడి పంటల్లో లాభాలు చేకూరాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్యాపురం శశికాంత్,అవారి గంగారాం,సందీప్,వార్డు సభ్యులు హైమద్,గొల్ల ప్రశాంత్,కోరిమే రఘు,మద్నూర్ శంకర్,మెలిగే మహేష్,అరిగే భాస్కర్,మెంటే మధు,ఆనంద్,సత్యకిరణ్,సాయికుమార్ లు పాల్గొన్నారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ ఉపసర్పంచ్ కి ఘన సన్మానం



రాజంపేట జనవరి 14 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని పొందుర్తి గ్రామంలో బుధవారం రజక సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బాబు, ఉపసర్పంచ్ యశోదలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు రజక కులానికి సక్రమంగా అందేలా తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు. అలాగే రజక సంఘం అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ లో సంక్రాంతి సంబరాలు



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 14 బీబీపేట మండలంలోనీ మల్కాపూర్ గ్రామంలో బుధవారం రోజునా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రంగోలి పోటీ నిర్వహించడం జరిగింది. ఇందులో మహిళలు యువతులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. మహిళా వార్డు సభ్యులు మరియు మహిళల ఆధ్వర్యంలో విజేతలను ప్రకటించడం జరిగింది. గెలిచిన వారికి రేపు సంక్రాంతి రోజున మొదటి,రెండవ,మూడవ బహుమతులతో పాటు పాల్గొన్న అందరికీ బహుమతులు అందజేస్తామని సర్పంచ్ రామగల్ల నాగరాజు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ రామగళ్ళ నాగరాజు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళలు, పుర ప్రముఖులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

ఆవిష్కరించిన ఎస్ఐ శివకుమార్



నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 14 కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో బుధవారం స్థానిక ఎస్సై శివకుమార్ ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాజ్యోతి పత్రిక ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, సమాజానికి దిశానిర్దేశం చేస్తోందని అన్నారు. నిష్పక్షపాత జర్నలిజంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో ప్రజాజ్యోతి పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.అదేవిధంగా చట్టం, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. మీడియా–పోలీసు సమన్వయంతోనే సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాజ్యోతి ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా సన్మానం



సదాశివనగర్ జనవరి 14 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామానికి చెందిన గుడ్ల అఖిల బిహెచ్‌ఎంఎస్ రామంతపూర్‌లోని జెఎస్‌పీఎస్ గవర్నమెంట్ హోమియోపతి కాలేజీలో అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అఖిల ప్రస్తుతం హోమియోపతి చిల్డ్రన్స్ & గైనకాలజిస్ట్‌గా వైద్య సేవలు అందిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామానికి గర్వకారణమైన గుడ్ల అఖిలను ఉత్తునూర్ గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వ్యవసాయ కుటుంబం నుంచి వైద్య రంగంలో ఉన్నత స్థాయికి చేరుకొని చిన్నపిల్లలు, మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.అఖిల మరింత ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి సేవ చేయాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యం. శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గైని రాజయ్య, సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రావు, మాజీ ఎంపీటీసీ రామచంద్రరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట హాస్పిటల్‌లో సంక్రాంతి వేడుకలు



రాజంపేట, జనవరి 14 (ప్రజా జ్యోతి).రాజంపేట మండల కేంద్రంలో



రాజంపేట మల్టీప్లెక్స్ హాస్పిటల్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ సిద్ధిరాములు, హాస్పిటల్ సిబ్బంది, నర్సులు, కాంపౌండర్లు, ఇతర సిబ్బంది తరగతులు తో పాటు ఇట్టం సిద్ధిరాములు కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధిరాములు మాట్లాడుతూ మండల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మన సంస్కృతి–సాంప్రదాయాలకు ప్రతీకలని, ముఖ్యంగా సంక్రాంతి పండుగ కుటుంబ ఐక్యత, సామాజిక సమైక్యతను మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. హాస్పిటల్ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, రంగవల్లులతో అందంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. మహిళలు ఆటపాటలతో పాల్గొని వేడుకలను మరింత సందడిగా మార్చారు. హాస్పిటల్‌లో నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విట్టం చిన్న సిద్ధిరాములు, విట్టం లక్ష్మణ్, సతీష్ కుమార్, దుర్గ ప్రసాద్, శ్యామ్ రావు, బద్రి స్వామి, కిట్టు, భరత్, కవిత, మానస, లక్ష్మి తదితర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మురికి కాలువల శుభ్రతపై సర్పంచ్ ఫోకస్

- కలన్ శెట్టిపల్లి గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం



వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 13 వెల్దుర్తి మండలం కలన్ శెట్టిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పడిగి శేఖర్ చొరవతో మురికి కాలువల శుభ్రత పనులు జోరుగా కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామంలోని మురికి కాలువల్లో చెత్త, మట్టి పేరుకుపోయి దోమల వ్యాప్తి పెరిగి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితిని గమనించిన సర్పంచ్ శేఖర్ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ వెంటనే చర్యలు చేపట్టారు. గ్రామంలోని మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించేందుకు శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించారు.గ్రామాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వాతావరణంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని సర్పంచ్ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ స్వప్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్






మెదక్ (ప్రజాజ్యోతి) 14 జనవరి జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ 10వ వార్డ్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్నింటిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పదో వార్డు పోలింగ్ కేంద్రాలను బుధవారం కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపోలింగ్ కేంద్రాలను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేయాలని పోలింగ్ స్టేషన్ డిస్టెన్స్ తాగునీటి సౌకర్యం, ర్యాంపులు ఎండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడింది మొదలుకొని.. ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా వ్యవహరించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాపుల్లో చైన మంజా కోసం పోలీసుల తనిఖీ: ఎస్ఐ మహేష్



సిర్గాపూర్ జనవరి 14(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పలు కిరాణా షాపుల్లో ఎస్ఐ మహేష్ ముమ్మరంగా చైన మంజా కోసం తనిఖీ నిర్వహించారు. ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ...చైనా మంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చైనా మంజా పై నిషేధం ఉందన్నారు. అలాగే ఈ మంజా వల్ల కొంత మంది గాయాలపాలవుతుండగా, మరి కొంత మంది చనిపోతున్నారని, అందుకే ఇది ప్రజలకు, పక్షులకు హాని కలిగించే చైనా మంజాల విక్రయాలను అడ్డుకుంటున్నామని, పలు పతంగుల దుకాణాలను ఎస్ఐ మహేష్ సిబ్బంది ఇనోక్, రాధిక, సర్దార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పలు పతంగుల దుకాణాల్లో చైనా మంజాలు ఉన్నాయో లేదో తనిఖీలు నిర్వహించారు. ఇప్పటి వరకు ఎటువంటి చైనా మంజాలు దొరకలేదన్నారు. చైనా మంజాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, ప్రమాదాలు తెచ్చే పెట్టే చైనా మంజాలపై యువకులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని. యువకులు చైనా మంజాలను వాడవద్దని సూచించారు. అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పతంగుల దుకాణాలపై నిఘా పెడతారని, చైనా మంజాలు విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేష్ హెచ్చరించారు.

# క్రీడలతో యువత ముందుకు సాగాలి

- సిఎన్ఆర్ సీజన్ 4 టోర్నమెంట్ యువతకు సందేశం
- జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్



ప్రజా జ్యోతి రేగోడు ( 14 జనవరి 2026): రేగోడ్ మండలకేంద్రంలో నిర్వహిస్తున్న సి ఎన్ ఆర్ క్రికెట్ టోర్నికి అడిషనల్ ఎస్పి మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడలతో ఈ యువతలో మానసిక ఉత్సాహం కలుగుతుందని ఎస్పి తెలిపారు ఈ సందర్భంగా స్థానిక రేగోడ్ పోలీస్ టీమ్, కొండాపూర్ జట్టు మధ్య జరిగిన మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించారు .అనంతరం సిఎన్ఆర్ టోర్నీ స్పాన్సర్ యువ నాయకుడు చెన్నయ్య గారి చక్రపాణి అడిషనల్ ఎస్పీకి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పోచయ్య, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు

# గొప్ప మానవతవాది

## ప్రజల కష్టసుఖాలలో తోడుండే గుఱ్ఱపు మచ్చేందర్

విద్యార్థి పార్థివ దేహానికి ఘన నివాళులు







నారాయణఖేడ్ జనవరి 14 (ప్రజా జ్యోతి) గొప్ప మానవతవాది నారాయణఖేడ్ ప్రజల కష్టసుఖాలలో తోడుంటూ ఆపద సమయాల్లో పేద ప్రజలకు అండగా ఉంటూ ఆపదబాంధవునిల ఆదుకుంటున్న తీరును చూసి పేద ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ పేదలకు ఆపద వస్తే నేనున్న మీకు అండ అదే కొండంత ధైర్యం ఇచ్చి కుటుంబంలో పెద్దల ఆదరిస్తున్న తీరును చూస్తూ ప్రజలు లో లోన ప్రజలు ఆనందాన్ని వెళ్లేపుచ్చుకుంటున్నారు. ఇలానే ప్రజలకు సేవ చేస్తూ పోతే భవిష్యత్తులో నారాయణఖేడ్ ప్రాంతానికి పాలించే నాయకునిగా చూసుకుంటామని ప్రజలు లోనో మదన పడుతున్నారు. బుధువారం గుఱ్ఱపు మచ్చేందర్ విద్యార్థి పార్తివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. సంగారెడ్డి జిల్లా ఖేడ్ మండలం ర్యాకల్ గ్రామానికి చెందిన తిమ్మాపూర్ పూజ నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని జి యం ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కొంత ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా మచ్చేందర్ పూజ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్డి మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ అంజయ్య, మార్డి మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, నాయకులు గుఱ్ఱపు బాలరాజు, బుష్ణం,తుకారాం, అంజన్న, నర్సింలు, పండరి, రమణ,, సాయిలు, విఠల్ ,బాలయ్య, సత్తయ్య,శ్రీ రాములు, రఫీక్, బుమగౌడ్, సాయిలు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 200 యూనిట్ల విద్యుత్

## ఉచిత సరఫరా సర్టిఫికెట్లు అందించిన రాష్ట్ర ప్రభుత్వం

సర్పంచ్ కోడి గంగారాం



కల్హేర్. 14. జనవరి(ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ గ్రామ సర్పంచ్ కోడి గంగారాం మరియు ఉప సర్పంచ్ పెరుమళ్ళ మహేష్ సీనియర్ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు. భట్టి విక్రమార్క మల్లు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఫైనాన్స్ & ప్లానింగ్. ఎనర్జీ. ఆదేశాల మేరకు లబ్ధిదారులకు రెండు వందల యూనిట్ల అర్హత పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు.ప్రియమైన బాత్రా లక్ష్మీకాంత్ గారు,మీకు, మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు.మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా, గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మీరు వాడిన విద్యుత్ బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లిస్తోంది.ఇప్పుడు విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు, ఆరోగ్యం మరియు కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చుమీ కుటుంబంతో పాటు రాష్ట్రంలోని 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ది పొందుతున్నాయి. ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూ.3,593 కోట్లు ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్దిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లించింది.ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.ఈ సంక్రాంతి పండుగను మీరు మీ కుటుంబ సభ్యులు మరింత ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరుతున్నాను. సర్టిఫికెట్ల అందించే కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు వార్డు సభ్యులు విద్యుత్ శాఖ లైన్మెన్ సయ్యద్ మజీద్. మరియు సిబ్బంది పాల్గొన్నారు

# పరిశ్రమల నుంచి భారీగా వెదజల్లుచ్చున్న కాలుష్యం

పిసిబి అధికారం నిర్లక్ష్యం నెలవారి మామూలే కారణం అంటున్న ప్రజలు

దినపత్రికలలో కాలుష్యంపై వార్తలు రాగానే మండల అధికారుల మామూలు వసూళ్లకు

పాల్పడుతూ పరిశ్రమ యజమాన్యాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం






మనోహరాబాద్, జనవరి 14 ( ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని రెండవ పారిశ్రామిక ప్రాంతం చెప్పుకోబడుతున్న కళ్ళకల్, కిసాన్ పరిశ్రమ నుంచి రోజు వాయు కాలుష్యం వెదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళ్ళకల్, టి జి ఐ సి పారిశ్రామిక వాడలో గ్రామానికి వెళ్ళు దారిలో రోడ్డుకు అనుకొని ఉన్న కిసాన్ పరిశ్రమ నుంచి వాయు కాలుష్యం వెదజల్లడంతో పొగ రూపంలో వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని పలు గ్రామసభలలో వినిపించిన సంబంధిత కారులు పట్టించుకోకపోవడం సూచన ఏమని పలువురు ఆరోపిస్తున్నారు. పి సి బి అధికారుల నిర్లక్ష్యంతో ఇష్టారాజ్యంగా పట్టపగలే కాలుష్యం వెదజల్లడంతో రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్లే పాదాచారులు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనదారులకు కళ్ళల్లోకి పొగ రూపంలో కాలుష్యం వెళ్లడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు ఆరోపిస్తున్నారు. వీటికి కారణం పి సి పి అధికారుల నిర్లక్ష్యమే కాకుండా నెలవారి మామూలు అంటూ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా పత్రికలో వార్త రాగానే మండలంలోని సంబంధిత అధికారులు పరిశ్రమ యజమానిని పిలిచి అధికారులకు అందిన కాడికి దోచుకుంటున్నారని పరిశ్రమ యజమాన్యాలు తో విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా పిసిబి అధికారులు స్పందించి కిసాన్ పరిశ్రమపై చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. లేనిచో పరిశ్రమ ఎదుట బైఠాయించి పరిశ్రమను మూసివేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.పీసీబీ అధికారుల వివరణ: మనోహరాబాద్ మండలంలోని పొల్యూషన్ వెదజల్లుతున్న పరిశ్రమలపై వివరణ కోసం ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకుండా కట్ చేస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తప్పించుకుంటున్నారు. ఈ విషయం ఆలోచిస్తే ప్రతి పరిశ్రమ నుంచి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంబంధిత అధికారులు నెలవారి మామూలు తీసుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తం అవుతుంది. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ కనీసం ప్రజల పట్ల సిద్ధ శుద్ధి లేకుండా మామూలకు అలవాటు పడి ప్రజల అనారోగ్యంతో చెలగాటాలాడుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సంక్రాంతి ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనం : మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

ఎరివ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం



ప్రజాజ్యోతి రేగోడ్ (14 జనవరి 2026): మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ ఏ లైవ్" కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ, ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనమని తెలిపారు.ఇంటి ముందర వేసే ప్రతి ముగ్గు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా, మన సంస్కృతి, విలువలు, ఆచారాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం (డ్రంక్ అండ్ డ్రైవ్), అతివేగాన్ని నివారించడం, రోడ్డు పై ఉన్న ట్రాఫిక్ సూచికలను గమనిస్తూ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని అదనపు ఎస్పీ గారు అన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రేగోడ్ ఎస్ఐ పోచయ్య, గ్రామ సర్పంచ్ రాయిపల్లి సురేందర్, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బొమ్మరిల్లు కట్టి పిల్లల ముచ్చట తీర్చి



దౌల్తాబాద్ , జనవరి 14 :( ప్రజా జ్యోతి ) సంక్రాంతి అంటే సంబురాల అంబరం. పాడి పంటలతో ఇళ్ళు కళకళలాడుతుండగా, పిండి వంటలతో, పిల్లల ఆటపాటలతో పల్లెలు ఆనందాల హరివిల్లులా దర్శనమిస్తాయి. కానీ ఉరుకుల పరుగుల ప్రస్తుత తరుణంలో ఎవరికి సమయం దొరకడం లేదు. మాట వరుసకు పండగ జరుపుకోవడం తప్పితే అసలైన సంబరం కనిపించడం లేదు. ముఖ్యంగా మట్టి తో బొమ్మరిల్లు కట్టి, గురుగులతో పిల్లల ఆట అదో మరువలేని జ్ఞాపకం. పల్లెల్లో బొమ్మరిల్లు ఆనవాలు కరువైన తరుణంలో మండల పరిధిలోని శౌరీపూర్ గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు చెన్న రాజు తమ పిల్లల కోసం మట్టితో బొమ్మరిల్లు కట్టి, సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలి అంటే రేపటి తరానికి వాటి గొప్పదనం తెలియజెప్పాలని కోరారు. ఆనాటి జ్ఞాపకాలు అసలైన ఆనందాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.

# వెంకట్రావుపేట లో ఘనంగా ముగ్గుల పోటీలు



తొగుట, జనవరి 14(ప్రజాజ్యోతి):తొగుట మండలం వెంకట్రావుపేటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంది సునీత రాజు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. భోగి, సంక్రాంతి పండగలను పురస్కరించుకొని బుదవారం వెంకట్రావుపేట్ గ్రామ వేణుగోపాల స్వామి ఆలయం కమిటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు ఆధ్వర్యం లో ఆలయ ప్రాంగణం లో ముగ్గుల పోటీలు నిర్వహించగా గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ పండుగ శోభ ఉట్టిపడేలా అందమైన రంగ వల్లులతో ఆకర్షణీయంగా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. ఈ ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి జీడిపల్లి అనూష, ద్వితీయ బహుమతి వేముల లక్ష్మి ప్రసన్న, తృతీయ బహుమతి కొక్కొండ నాగలక్ష్మి, ప్రకృతి పరిరక్షణ సందేశానికి గాను పాల భవానికి ప్రత్యేక బహుమతి ఇవ్వడం జరిగిందన్నారు. విజేతలందరికీ బహుమతులు అందజేశారు. అనంతరం పంది రాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వేణుగోపాల స్వామి ఆలయానికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అన్నిటికి తాను సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మహిళా కమిటీ చైర్మన్ రాయరావు అరుణ, మహిళా కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజ్జనబోయిన అనిల్, బెజ్జనబోయిన రాములు, కల్లెపు భాను చందర్, బేజ్జనబోయిన ప్రవీణ్, ఎర్రోళ్ల అర్జున్, కల్లెపు నరేష్, పోతరాజు రవీందర్, కొయ్యడ స్వామి చరణ్, మిద్దె సంతోష్, పంది వెంకట్, సుతారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదపడుతాయి

- తొగుట సిఐ ఎస్ లతీఫ్
- తొగుటలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన సర్పంచ్ శోభా కొండల్ రెడ్డి





తొగుట, జనవరి 14(ప్రజాజ్యోతి): శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తొగుట సిఐ ఎస్.కే లతీఫ్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బుదవారం తొగుట గ్రామంలో గ్రామ సర్పంచ్ పాగాల శోభ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో వాళిబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సిఐ ఎస్.కే లతీఫ్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని, క్రీడలలో విజయం ఎంత ముఖ్యమో, క్రీడా స్ఫూర్తి కూడా అంటే ముఖ్యమని, ఓటమి గెలుపుకు నాది లా క్రీడలలో నిరాశ ఉండరాదని, ఓడిన జట్లు మళ్ళీ విజేతలు కావాలనే భావన కలిగి మానసికంగా దృఢమైన స్వభావం కలిగి ఉండాలని, క్రీడలను నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విజేతలకు సిఐ, గ్రామ సర్పంచ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమం కు ముఖ్య అతిథిగా తొగుట CI లతీఫ్ గారు విజేతలకు బహుమతలు ప్రధానం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలొ రాంపూర్ సర్పంచ్ లచ్చోళ్ల రవి, ఉపసర్పంచ్ లు బండారు తిరుపతి, నాగరాజు, మ్యాకల రమేష్, తొగుట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ తేజ, వార్డ్ మెంబెర్ లు దేవేందర్, అభి, కొమ్మర పవన్, వినోద్, అనిల్, తొగుట గ్రామ యువత్ పాల్గొన్నారు.

## మండల స్థాయి కబడ్డీ పోటీలో కొత్తపల్లికి మొదటి బహుమతి





చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) జనవరి 14 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో సంక్రాంతి పండగ పర్వదినం సందర్భంగా మంగళవారం చౌడాపూర్ మండల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించగా వివిధ గ్రామాల పోటీపడగా కొత్తపల్లి కబడ్డీ (ఎ) టీం చౌడాపూర్ మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.ఈ పోటీలు స్థానిక క్రీడాభివృద్ధికి, యువతలో కబడ్డీపై ఆసక్తిని పెంచడానికి దోహదపడతాయని అన్నారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలుపుతో పొంగిపోకుండా,ఓటమిలోనూ కుంగిపోకుండా పోటీతత్వం అలవర్చుకోవాలని అన్నారు. మండల స్థాయిలో మొదటి బహుమతిని సాధించినందుకు కొత్తపల్లి గ్రామస్తులు వారిని అభినందించారు.

## విలియమూన్ పాఠశాల ఆస్తులు రక్షిస్తాం

- కొన్ని దశాబ్దాలుగా మా స్వాధీనంలోనే ఉంది
- ఇరు వర్గాలను సముదాయించిన పట్టణ పోలీసులు
- మీడియాతో మాట్లాడిన మెథడిస్ట్ చర్చి పెద్దలు





తాండూరు జనవరి 14 (ప్రజా జ్యోతి) : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని విలియం మూన్ పాఠశాల ప్రాంగణంలోని పట్టా భూమి సంస్థకు చెందినదని తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోర్టిక జనార్దన్, నారాయణ ఖేడ్ డి ఎస్ కె మార్క్ మీడియా ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 62బై ఎ లోని రెండు ఎకరాల 24 గుంటల పట్టా భూమి మాదంటూ ఓ వ్యక్తి అక్రమంగా హద్దులు వేసే క్రమంలో అడ్డుకున్నామని చెప్పారు. క్రైస్తవ మిషనరీకి చెందిన ఈ హస్తి మా స్వాధీనంలో ఉండగా ధరణిలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని కొరకడే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఇరువర్గాల మధ్య జరిగిన వాగ్వాదం పై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన స్థలానికి వచ్చి ఇరు వర్గాలను పోలీసులు సముదాయించినట్లు చెప్పారు. విలియం మూన్ హై స్కూల్ కు సంబంధించిన మొత్తం 35 ఎకరాల 18 గుంటల పట్టా భూమి స్థలం కోసం కోర్టుకు వెళ్ళామని చెప్పారు. ఇట్టి హస్తులు మొత్తం కూడ మిషనరీకి చెందినవని కోర్టు తీర్పు వెల్లడించినట్లు చెప్పారు. కోర్టు ద్వారా వచ్చిన డాక్యుమెంట్ పత్రాలు మీడియా ముందు ప్రవేశ పెట్టడం జరుగుతుందని చెప్పారు . ఇట్టి భూమిపై అనవసరమైన రాద్ధాంతం చేయొద్దని కోరారు. తదుపరి కోర్టు ద్వారా ఆదేశాలు వచ్చేంతవరకు ఎవరు కూడా ఆ భూమిలో ఎలాంటి పనులు చేపట్ట వద్దని పోలీసులు సూచించినట్లు చెప్పారు. ఇట్టి మీడియా సమావేశంలో పలువురు క్రైస్తవ సంఘానికి చెందిన యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## మురిపించిన ముత్యాల ముగ్గుల పోటీలు





యాలాల జనవరి 12 (ప్రజాజ్యోతి) : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చెన్నారం గ్రామంలో బుధవారం మహిళలకు ముగ్గుల పోటీ సంక్రాంతి సంబరాలు చిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలలో సంప్రదాయంతో పాటు ఆధునిక శైలిలో ఆకట్టుకునే ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోటీలో పాల్గొన్నా, ప్రథమ బహుమతిని కృష్ణవేణి ద్వితీయ బహుమతి శిరీష తృతీయ బహుమతిని దీపిక గెలుచుకున్నారు. విజేతలకు ముఖ్య అతిథులుగా హాజరైన నూతన మహిళలందరికీ భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి చెన్నారం గ్రామ సర్పంచ్ సోలిపురం నవీన పవన్ రెడ్డి 150 మంది మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మహిళలలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.కార్యక్రమం విజయవంతంగా ముగిసిందంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెన్నూర్ రాజేష్ శివకుమార్ సతీష్ రెడ్డి గ్రామస్తులు మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి సందర్భంగా కబడ్డీ పోటీలు







యాలాల్ జనవరి 14 (ప్రజా జ్యోతి) : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు చేవెళ్ల డిసిఎంఎస్ మేనేజర్ జుంటుపల్లి ఇంచార్జ్ వెంకటయ్య ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ గ్రామాల నుంచి జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించున్నారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, యువతలో ఐక్యతను పెంచడం లక్ష్యంగా ఈ పోటీలు జరుగుతాయి.విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు డిసిఎంఎస్ మేనేజర్ జుంటుపల్లి ఇంచార్జ్ వెంకటయ్య ఆధ్వర్యంలో ట్రోఫీలు అందజేశారు గ్రామ ప్రజలందరూ పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించగలరని నిర్వాహకులు కోరుతున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన జట్లు పోటీలో పాల్గొని తమ ప్రతిభను చాటాయి. చివరికి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఉత్కంఠభరితంగా జరిగిన పోటీలో జుంటుపల్లి గ్రామ జట్టు విజయం సాధించి ఫస్ట్ ప్రైజ్ దక్కించుకుంది. అలాగే అద్భుతంగా పోరాడిన గ్రామ జట్టు సెకండ్ ప్రైజ్ పొందింది. విజేతలకు గ్రామ పెద్దలు మరియు నిర్వాహకులు ట్రోఫీలు,నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు కబడ్డీ వంటి గ్రామీణ క్రీడలు యువతలో క్రీడాస్ఫూర్తి, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. పోటీలు విజయవంతంగా ముగిసినందుకు నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి గ్రామస్థాయి కబడి టోర్నమెంట్ పాల్గొన్న వివిధ గ్రామాల క్రీడాకారులు.

## సర్వేనెంబర్ 62లో రెండు ఎకరాల 24 గంటల భూమి మాదే!

– మా భూమి మాకు అప్పగించండి – మిషనరీస్ ను కోరిన హనుమంతరావు

– అడ్డుకున్న మిషనరీస్



తాండూరు జనవరి 14 (ప్రజా జ్యోతి) : తాండూర్ పట్టణంలోని విలియం పాఠశాల ప్రాంగణంలో సర్వేనెంబర్ 62 బై ఏ లో మా పెద్దలకు సంబంధించిన రెండు ఎకరాల 24 గంటల భూమి మాదే అని హనుమంతరావు అనే వ్యక్తి మీడియా ముందు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో పట్టాదారు మా అత్త తనకు భూమిని రాసి ఇచ్చిందని చెప్పారు. తను ఆ ఇంటికి అల్లుడుగా వెళ్లడంతోనే ఆ భూమికి జిపిఏ ఓల్డర్ గా నేను ఉన్నానని చెప్పారు. కోర్టు ఆదేశాల మేరకే భూమిని స్వాధీనం చేసుకోవడానికి వచ్చామని గుర్తు చేశారు. కానీ ఇక్కడి మిషనరీస్ అవి మీ మాది అంటూ అడ్డుకున్నారని మీడియాతో చెప్పారు. ఇట్టి విషయంపై మరోసారి కోర్టుకు వెళ్తామని వెల్లడించారు. అదేవిధంగా పోలీసులు సూచించిన ఆదేశాలను సైతం గౌరవిస్తామని పేర్కొన్నారు.

## మీడియా పైన దౌర్జన్యం చేస్తే సహించం

- ఎన్ టివి ఉద్యోగులపై దాడిని ఖండించిన టియుడబ్ల్యూజే
- అక్రమ కేసులు చేస్తే జిల్లా వ్యాప్తంగా నిరసన ధర్నాలు చేస్తాం
- టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ చారి



తాండూరు జనవరి 14 (ప్రజాజ్యోతి) : మీడియా పైన దౌర్జన్యం చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదని టీయూడబ్ల్యూజే ఐజేయు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ చారి హెచ్చరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్టీవీ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు ఎన్టీవీ చీఫ్ కోఆర్డినేటర్ బొంతు రామ్మోహన్ ను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండానే ఎయి ర్పోర్టులో అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వా తీరునే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అమలు చేస్తుందని విమర్శించారు. కార్యాల యంలో ఉన్న ఉద్యోగులను తాళాలు విరగొట్టి చొరబడి దౌర్జన్యంగా అరెస్టు చేసిన పోలీసుల తీరును ఖండించారు. మీడియా కార్యాలయాలు, విలేకరుల పైన దౌర్జన్యానికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. తప్పుడు కేసులతో భయపెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని గుర్తు చేశారు. మీడియా ప్రతినిధుల పైన దాడికి నిరసనగా త్వరలోనే జిల్లా వ్యాప్తంగా నిరసన ధర్నాను చేస్తామన్నారు

## ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 14 (ప్రజాజ్యోతి) : సమాజంలో నెలకొన్న సమస్యలను వార్త రూపంలో ప్రచురించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి అభినందనలు తెలియజేశారు. బుధవారం తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్, ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాజ్యోతి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మల్ రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, హయత్ నగర్ రైతు సహకార సంఘం డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్ రెడ్డిలతో కలసి ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయన్నారు.ప్రజా జ్యోతి దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ సంచలన వార్తా కథనాలను ప్రచురిస్తూ తనదైన శైలిలో ముందుకు వెళ్లాలన్నారు. సమాజంలో వెలుగులోకి రాని ఎన్నో సమస్యలు దాగి ఉన్నాయని, వాటిని పత్రికల ద్వారా సమాజానికి తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజాజ్యోతి దినపత్రిక తనదైన శైలిలో ప్రత్యేక ముద్ర వేసుకొని పత్రికా రంగంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలి

– హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్



అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 14 (ప్రజాజ్యోతి) : పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ అన్నారు. మంగళ వారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో సీనియర్ జర్నలిస్ట్, ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్ఐలు సిబ్బంది సమక్షంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ప్రజా జ్యోతి దినపత్రికను తాను చదువుతుంటానని అందులో ఎంతో ఆసక్తికరమైన, ఆకర్షించే అంశాలు ఉంటాయన్నారు. గంజాయి, డ్రగ్స్ చాప కింద నీరులా వ్యాపిస్తూ యువత జీవితాలతో చెలగాటమాడు తుందన్నారు. ఈ చెడు వ్యసనాల నుండి యువతను కాపాడేందుకు పత్రికలు పోలీసు శాఖకు సహక రించాలన్నారు. చట్టవిరుద్ధంగా సమాజంలో ఏ కార్యకలాపాలు చోటుచేసుకున్న పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యలపై వార్తా కథనాలు ప్రచురిస్తూ ప్రజాజ్యోతి ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుందన్నారు. భవిష్యత్తులో పాఠకులకు కావలసిన అన్ని అంశాలను ప్రజాజ్యోతి దినపత్రికలో పొందుపరిచి పాఠకుల మన్ననలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ,అరుణ్ కుమార్, బౌసింగ్,కృష్ణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా రంగంలో దూసుకుపోతున్న ప్రజాజ్యోతికి అభినందనలు



అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి14(ప్రజాజ్యోతి) : సోషల్ మీడియా హల్చల్ చేస్తున్న నేటి రోజుల్లో కూడా వార్తాపత్రికలకు ప్రాధాన్యత తగ్గలేదంటే అది పత్రికల గొప్పతనం అని అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై.అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం సీనియర్ జర్నలిస్టు,ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజాజ్యోతి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఇన్స్పెక్టర్ వై.అశోక్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాజ్యోతి దినపత్రిక అనతి కాలంలోనే పాఠకులకు చేరువై ముందు వరుసలో నిలిచిందన్నారు. ప్రజాజ్యోతి దినపత్రికను తాను చదువుతుంటానని, ఎన్నో ఆసక్తికర అంశాలకు ప్రజాజ్యోతి కేంద్ర బిందువుగా నిలుస్తుంది అన్నారు. సమాజంలో నేడు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు బానిసలై వారి బంగారు భవిష్యత్తును చేజేతుల నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాల మూలాలను కూకటి వేళ్లతో పెకిలించేందుకు పోలీసు శాఖకు పత్రికలు సహకరించాలన్నారు.కాలం ఎంత మారిపోయిన పత్రికలకు ఉన్న ప్రాధాన్యత తగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మాధవరావు,భద్య నాయక్, ప్రియాంక రెడ్డి,సైదులు,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ పోరాటంపై ఎన్నో కథనాలు ప్రచురించిన ప్రజాజ్యోతికి అభినందనలు



అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 14 (ప్రజాజ్యోతి) : ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేస్ 3లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక రిపోర్టర్ దార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు విచ్చేసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలందరూ భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకొని భూ పోరాటం చేస్తున్నారని,ఈ పోరాటంలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు అండగా, గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి సొంతింటి కల సాకారం కావాలనే లక్ష్యంతో ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక ఎప్పటికప్పుడు వారి సమస్యలపై వార్తా కథనాలను ప్రచురించడం జరిగిందన్నారు. గుడిసెలు వేసుకున్న నిరుపేదల కోసం భూ పోరాట కేంద్రంలో సిపిఐ పార్టీ ఏ కార్యక్రమం నిర్వహించిన ప్రజా జ్యోతి దినపత్రిక తన వంతు సహాయ సహకారాలు అందించిందన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజాజ్యోతి దినపత్రిక అంచెలంచెలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండలం సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి డౌల రాములు, బిఓసి అబ్దుల్లాపూర్మెట్ మండల కోశాధికారి మంగళపల్లి రవి, బి ఓ సి జిల్లా నాయకులు దాసరి ప్రసాద్, అవుల యాదగిరి,సైదులు ముదిరాజ్, వినోద్ నాయక్,పాండు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.50 లక్షల విలువైన ఎల్ఓసి ఎల్ఓసి అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్‌పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి) : కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వెస్ట్ మారేడ్‌పల్లి, సంజీవయ్య నగర్‌కు చెందిన దొండి రామ్ దౌలాగర్ కుమారుడు రమేష్ దౌలాగర్ అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను సంప్రదించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ తన పికెట్‌లోని క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఎల్ఓసి కోసం దరఖాస్తు చేయించారు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 2 లక్షల 50 వేల విలువైన ఎల్ఓసిను బుధవారం తన క్యాంపు కార్యాలయంలో రమేష్ దౌలాగర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం కోసం ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రభుత్వ వైద్య సహాయం సకాలంలో అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రమేష్ దౌలాగర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం గడపాలని మనసారా ఆకాంక్షించారు.ఎమ్మెల్యే స్పందనకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మురళీ ముదిరాజ్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు

– తెలియచేసిన అయాజ్ అహ్మద్ ఖాన్ మైనార్టీ వైస్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా



శేరిలింగంపల్లి, జనవరి 14 ((ప్రజాజ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతి నిధులకు, కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, అధికారులకు, అనాధి కారులకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందో త్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ భోగి పండుగ? శుభాకాంక్షలు? తెలియజేసిన ఆయాజ్ అహ్మద్ ఖాన్ మైనార్టీ వైస్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా.ఈ సందర్భంగా అయాజ్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ... భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు అని. అంతే కాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారు అని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్తమార్గంలోకి పయనించాలని దీని అర్థం అని ఆయన తెలిపారు. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభం కానుండటంతో.. కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించేదే భోగి పండుగ అని, ప్రజలందరు సుఖ సంతోషాలతో చక్కటి వాతావరణంలో ఆనందయకంగా కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ మరోసారి మీకు భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియచేస్తున్నాను అని ఆయాజ్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు.

## గొట్టిగ వెంకటమ్మకు ఘన నివాళులు

– సమాధి వద్ద పూలమాల వేసి నివాళులర్పించిన నర్సింహారెడ్డి





తాండూరు జనవరి 14 (ప్రజాజ్యోతి) : మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి తల్లి గొటిగ వెంకటమ్మ వర్ధంతి వేడుకలలో మంత్రి సోదరుడు, తాండూరు సీటీకేబుల్ ఎండీ ఇంద్రారెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ గొట్టిగ నర్సింహారెడ్డి(బాబన్న) తల్లి సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామంలో గల కీ,శే గొట్టిగ వెంకటమ్మ 9వ వర్ధంతిని స్థానిక ప్రజలు అభిమానుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాజీ ఎంపీపీ దివంగత నేత మహిపాల్ రెడ్డి స్మృతి వనంలోని గొట్టిగ వెంకటమ్మ సమాధికి నర్సింహారెడ్డి, సుస్మితారెడ్డి, గొట్టిగ సంధ్యారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు పండ్లు పంచిపెట్టారు. తదుపరి కోటబాస్పల్లిలోని ఆయన నివాసానికి చేరుకొని తల్లిదండ్రుల చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో గొట్టిగ రామ్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగప్ప, కిష్టప్ప,స్థానికులు బోయిని జగదీష్, కరణం చందు, గుర్రంపల్లి మధు,బురానుద్దీన్, బాలరాజు, మాసప్ప, బాలకృష్ణ,చాకలి నర్సిములు, జంగం సాయి,మాల సురేష్. చాకలి విజయ్,భరత్, బోయిని విగ్నేష్,బోయిని నవీన్, గౌసోద్దీన్,సి హెచ్ అశోక్,రవి, శ్రీనివాస్, చాకలి శేఖర్, మాల అంజిలప్ప, మ్యాతారి నర్సింలు, బోయిని జగదీష్, తలారి వెంకట్, విద్యా కమిటీ మాజీ చైర్మన్ మాల రామప్ప, భరత్. ఎండి ఇర్ఫాన్, తేజుద్దీన్,చాకలి శేఖర్, తలారి, జిన్నగ్గర్తి గోపాల్, తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి సందర్భంగా పతంగులను ఆవిష్కరించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





బోయిన్‌పల్లి, జనవరి 14 (ప్రజా జ్యోతి) : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డు నంబర్–2లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పతంగుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చిత్ర పటాలతో పతంగులను తయారు చేయించారు.బుధవారం భోగి పండుగ సందర్భంగా తుకారాం గేట్‌లోని తన నివాసం వద్ద ఎమ్మెల్యే శ్రీగణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆ పతంగులను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నయీమ్, రఫిక్, బాలరాజు, తౌఫిక్, యూసఫ్ భాను, శ్రీహరి, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి మాల సంఘ భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు మంత్రి అడ్లూరీకి వినతిపత్రం

- సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్
- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాల సంక్షేమ సంఘం సభ్యులు



**ఎండపల్లి జనవరి 14, (ప్రజా జ్యోతి)** మండలంలోని గుల్లకోటలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్ ప్రోత్సాహంతో ,మాల సంక్షేమ సంఘం సభ్యుల సమక్షం లో రెండవ వార్డు సభ్యులు చేనేల్లి వేణు,అలాగే మరో వార్డు సభ్యులు గౌరీ చంద్రమౌళి సమన్వయంలో అసంపూర్తిగా ఉన్న మాల సంక్షేమ సంఘ భవనానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు, దీనికి సానుకూలంగా స్పందించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ వారం రోజుల్లో అసంపూర్తిగా ఉన్న మాల సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇప్పించే విధంగా ఏర్పాటు చేస్తానని సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు,ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘ సభ్యులు మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కు మాల సంక్షేమ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు , ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్ ,ఉప సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు,మాల సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,

## మేనమామ కానుకగా గాలిపటాల పంపిణీ

- ఆపరేషన్ సింధూర్‌పై అవగాహన కల్పించేలా వినూత్న ఆలోచన
- మోడీ ఫోటోలతో గాలిపటాల పంపిణీ
- దేశభక్తిని పెంపొందించిన కార్యక్రమం



**కథలాపూర్, జనవరి 14(ప్రజాజ్యోతి):** గ్రామీణ సంప్రదాయాలకు, దేశభక్తికి మేళవింపుగా గ్రామంలో చిన్నారులకు మేనమామ కానుకను అందించి మల్యాల మారుతి అందరి ప్రశంసలు అందుకున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా మేనమామ కానుకగా చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేస్తూ "ఆపరేషన్ సింధూరు పై అవగాహన కల్పించే విధంగా వినూత్న కార్యక్రమాన్ని కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి గౌడ్ ఆపరేషన్ సింధూర్ లోగోతో పాటు భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రాలతో ముద్రించిన గాలిపటాలను బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పిల్లలు, యువతకు పంపిణీ చేశారు. గాలిపటాల ద్వారా దేశ భద్రత, సైనికుల త్యాగం, జాతీయ ఐక్యత వంటి అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఈ సందర్భంగా మల్యాల మారుతి తెలిపారు. మోదీ చిత్రాలు, ఆపరేషన్ సింధూర్ సందేశాలతో ఉన్న గాలిపటాలు ఆకాశంలో ఎగురవేస్తూ పిల్లలు ఉత్సాహంగా పాల్గొనడం "భారత్ మాతా కి జై", "మోడీ జీ జిందాబాదు వంటి నినాదాలతో దేశభక్తి వాతావరణాన్ని ఆకట్టుకుంది. పలువురు స్థానిక నాయకులు మాట్లాడుతూ, దేశ భద్రత విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం మరింత బలంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ దేశ గౌరవాన్ని పెంచిన కీలక చర్యగా ఇలాంటి కార్యక్రమాలతో చిన్నారుల్లో దేశంపై ప్రేమ, బాధ్యతాభావం పెంపొందుతుందని వారు అభిప్రాయపడ్డారు. వినూత్నంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మేనమామను అభినందించారు. మరోవైపు మల్యాల మారుతి మండల బీజేపీ అధ్యక్ష రథ సారథిగా పార్టీనీ పరుగులు పెట్టిస్తూ..పార్టీలో చేరికలు చేపడుతూ పార్టీ బలోపేతం దిశగా దూసుకెళుతున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముదాం రవి, ఉప సర్పంచ్ చిట్యాాలి మల్లయ్య, గోపాల్ రెడ్డి, బద్రి సత్యం, నాంపెల్లి లింబాద్రి, శ్రీధర్, గాండ్ల స్వామి, గాందారి శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చుక్క దేవరాజం, రాచమడుగు వెంకటేశ్వర్రావు, ప్రతాప్, మహేష్, అనీల్ రెడ్డి, వెంకటేష్, వీరేందర్, సురేష్, శ్రీకర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్





**జగిత్యాల టౌన్, జనవరి 14,ప్రజాజ్యోతి** జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భోగిమంటల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోగి మంటలు చలికాలంలో ఉష్ణాన్ని అందిస్తాయి. సమాజాన్ని ఒకచోట చేర్చి సామూహికతను, ఐక్యతను గుర్తు చేస్తాయి అని అన్నారు.మన జీవన శైలికి, ఆలోచనలకు ఇచ్చే పునరుజ్జీవన సందేశం బోగి మంటలు,బోగి రోజున పాత వస్తువులను అగ్నికి ఆహుతి చేయడం ఒక ప్రతీక.అది పాత సామాన్లకే కాదు పాత ఆలోచనలు నిరాశ ద్వేషం అలసత్వం ప్రతికూల ఆలోచనలు అన్నిటినీ వదిలిపెట్టే మానసిక శుద్ధి ప్రక్రియ అని అన్నారు.ప్రకృతితో మన అనుబంధాన్ని గుర్తు చేసే పండుగ ఇది.ఈ బోగితో చెడును కాల్చి మంచిని ఆహ్వానించి కొత్త ఆశలతో ముందుకు సాగుతు నియోజకవర్గ ప్రజలందరికీ అందరికీ హృదయపూర్వక బోగి శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు మాజీ జిల్లా కేడీసీసీ మెంబర్ ముప్పాల రామచందర్ రావు ,నాయకురాలు అనురాధ వాకర్స్ అసోసియేషన్ ఉప అధ్యక్షుడు గడిపెల్లి చంద్ర శేఖర్ గౌడ్ సెక్రటరీ కొత్త ప్రభాకర్ కో శాఖ అధికారి కమటల సునీల్ సభ్యులు గాలిపెల్లి విఠల్ లక్ష్మణ్ గంగాధర్ శ్రీనివాస్ సాగర్ గౌడ్ నరసింహ రెడ్డి, శ్రీనివాస్ వేణు మధుసూదన్ రెడ్డి భాస్కర చారి అడ్వకేట్ రాం చందర్ మల్లా రెడ్డి కమలాకర్ రావు తొడేటి గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల నర్సింగ్ హాస్టల్‌లో పిల్లలు నిర్బంధం

- సంక్రాంతి వేళ పిల్లలను ఇంటికి వెళ్లకుండా రూములో నిర్బంధం - పండగ పూట అధికారుల పైశాచిక ఆనందం!

**జగిత్యాల టౌన్,జనవరి 14, ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ హాస్టల్ విద్యార్థినుల పాలిట నరక కూపంగా మారింది.రాష్ట్రం లోని ప్రజలు అంతటా సంక్రాంతి సంబరాల్లో మునిగి తేలుతుంటే, భవిష్యత్తులో రోగులకు సేవలందించాల్సిన నర్సింగ్ విద్యార్థినులను గదుల్లో బంధించి, వారి మొబైల్ ఫోన్లు లాక్కుని బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా చేయడం అధికారుల విచక్షణారహిత వైఖరికి నిదర్శనం. క్రమశిక్షణ పేరుతో విద్యార్థినుల ప్రాథమిక హక్కులను బలిపీఠం ఎక్కించడమే కాకుండా, కనీసం కన్నవారితో కూడా మాట్లాడుకోనివ్వకుండా నిర్బంధించడం మానవ హక్కుల ఉల్లంఘనగా మారుతోంది. అధికారుల ఈ అహంకారపు పోకడలు పరాకాష్టకు చేరి, హాస్టల్ ని ఒక జైలుగా మార్చేసి పండగ పూట పైశాచిక ఆనందం పొందుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దారుణ సంఘటన ఉదంతం పై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి దృష్టికి వెళ్లగా ఆమె తక్షణమే స్పందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో ఫోన్లో మాట్లాడిన బోగ శ్రావణి ఏ చట్టం ప్రకారం విద్యార్థినుల ఫోన్లు లాక్కున్నారని, వారిని ఎందుకు నిర్బంధించారో సమాధానం చెప్పాలని నిలదీశారు. తక్షణమే హిందూ విద్యార్థినులను వారి సొంతింటికి పంపాలని డిమాండ్ చేయడంతో, జిల్లా వైద్యాధికారి వివరణ ఇస్తూ హాస్టల్ నిర్వహణలో ఎదురవుతున్న కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఇలా జరిగిందని, అయితే వెంటనే విచారణ చేపట్టి బాధ్యులైన హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమెకు హామీ ఇచ్చారు. విద్యార్థినులపై పాలకులుగా కాకుండా సంరక్షకులుగా వ్యవహరించాల్సిన అధికారులు ఇలా జైలర్లుగా మారి ఆడబిడ్డలను కన్నీరు పెట్టించడం వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. పండుగ పూట విద్యార్థినులను మానసిక వేదనకు గురిచేసిన ఈ ఘటన జిల్లాలో పెను దుమారం రేపుతోంది. ఇలాంటి నియంతృత్వ ధోరణులు విద్యా వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తాయని, తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని హాస్టల్ పరిపాలనను ప్రక్షాళన చేయడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.



## తిమ్మాపూర్‌లో భోగి మంటలు సంక్రాంతి సంబరాలు



**ఎల్లారెడ్డిపేట జనవరి 14( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కింగ్ యూత్ ఆధ్వర్యంలో గాంధీనగర్లో ఉదయం నాలుగు గంటలకు నుంచి భోగిమంటల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అందే సుభాష్ ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ ,భీమయ్య భోగి మంటలు కోలాటపాటాలతో ఊర్లో పండగ వాతావరణం నెలకొల్పారు ఉదయమే యువత ఆనందోత్సాహాలతో భోగి మంటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కింగ్స్ యూత్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్

- సొంత ఖర్చులతో దహన సంస్కారాలు, వెల్లువెత్తుతున్న అభినందనలు





**ఎండపల్లి, జనవరి 14, ప్రజా జ్యోతి** ఎండపల్లి మండల పరిధిలోని గుల్లకోట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చుంచు ఆశవ్వ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వీరి భర్త రాయమల్లు గతంలోనే మృతి చెందారు,వీరికి ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు కలిగి ఉన్నారు., రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబానికి. గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్,అండగా నిలిచారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల కు సంబంధించి పూర్తిగా సొంత ఖర్చులతో నిర్వహించారు,అనంతరం శవ యాత్రలో పాల్గొన్నారు,కాగా నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ కు బంధుమిత్రుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి,

## బిజెపి బీఆర్ఎస్ ఆటలు ఇక సాగవు

- ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే విజయం
- కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
- కాంగ్రెస్‌లో పలువురు బిజెపి నాయకుల చేరిక





**కరీంనగర్ టౌన్ జనవరి 14( ప్రజా జ్యోతి)** ఇకపై కరీంనగర్లో బిజెపి బీఆర్ఎస్ ఆటలు సాగవనీ, ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్లో బుధవారం 39 వ డివిజన్ కు చెందిన బిజెపి నాయకుడు తంగెళ్ల విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్లో కాంగ్రెస్ కు ఇక తిరుగు లేదని ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని తెలిపారు. ప్రస్తుతం బిజెపి బీఆర్ఎస్ పార్టీని కరీంనగర్ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని తెలిపారు. బిజెపి నేతలు వి ప్రసాద్ ఎం ప్రవీణ్ గణేషు ఎస్ అనిల్ ఎస్ అశోక్ ఎస్ మార్కండేయులు సంపత్ క్రాంతి సిలగాని రవి వడ్నాల రాజమౌళి ఎస్ ప్రవీణ్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ తో పాటు పలువురు ఉన్నారు.

**వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు..**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు బుధవారం ఏకాదశి పురస్కరించుకొని కరీంనగర్ మార్కెట్ రోడ్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అర్చకులు రాజేంద్ర రావు పేరిట అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

### రాచర్ల బొప్పాపూర్

## జక్కుల చెరువు చరిత్రకు సాహిత్య ముద్ర

- రాచర్ల తిమ్మాపూర్‌లో "రాచర్ల కోట "నవల ఆవిష్కరణ
- గ్రామ కథను ప్రపంచానికి చెప్పిన కవి కొండా మురళి గౌడ్



**ఎల్లారెడ్డిపేట జనవరి 14 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఈ బుధవారం రోజున రచయిత కొండా మురళి గౌడ్ రచించిన చారిత్రిక ఆత్మకథ నవల రాచర్ల కోట ను ఘనంగా ఆవిష్కరించబడింది .ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ , రాచర్ల గొల్లపల్లి, రాచర్ల తిమ్మాపూర్ ,రాచర్ల గుండారం (పరిగణ) గ్రామ ప్రజలకు అంకితంగా ఈ నవలను వేలులోకి వచ్చింది .రాచర్ల తిమ్మాపూర్ సర్పంచ్ అందే సుభాష్ ఉప సర్పంచి జజ్జరి దేవేందర్ గ్రామ ప్రజలు కలిసి నవలను ఆవిష్కరించారు. "రాచర్ల కోట "పరిసరాలలోని జక్కుల చెరువు చరిత్ర చిన్ననాటి జ్ఞాపకాలను కుటుంబ పెద్దల ద్వారా కథనాల ద్వారా సాహిత్య రంగంగా మలచాలన్న ఆకాంక్షతో రచయిత "రాచర్ల కోట" నవల రచించాడు. ఇంతకుముందు 2020లో ఆంగ్లంలో రాచర్ల పోర్టు పేరుతో వెలుబడని ఈ కథ సాధారణ ప్రజలకు చేరాలని ఉద్దేశంతో 2026 లో తెలుగులో రాచర్ల కోటగా ప్రచురితమైందని రచయిత తెలిపారు .ఒక ప్రాంతపు చరిత్రను ప్రజల అనుభవాలను నవల రూపంలో భవిష్యత్ తరాలకు అందించాలని షార్ట్ ఫిలిం తీయాలని ఆశాభావంతో రచన చేశాడని పలువురు పాఠకులు అభినందించారు.

### భోగి సంక్రాంతి పండుగ సందర్భంగా

## సీఎం రేవంత్ రెడ్డి పై చిత్రపటంతో వెల్లి విరిసిన అభిమానం

- కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని గోగూరి శ్రీనివాస్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట జనవరి 14( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన గోగురు శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పై అభిమానంతో సంక్రాంతి భోగి సందర్భంగా తన ఇంటి ముందు ఆర్టిస్టు సామంతుల అనిల్ చేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని వేయించి తన వీరాభిమానాన్ని చాటుకున్నాడు .ఇంతకు పూర్వం బతుకమ్మ సంబరాలలో బతుకమ్మ పై కూడా రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తో తయారు చేసే రాష్ట్రంలోనే బతుకమ్మ పండుగలో ఆసక్తిని కరపరిచింది .అదేవిధంగా భోగి, సంక్రాంతి పండగ కూడా చిత్రపటాన్ని తన ఇంటి ముందు వేయడంతో పలువు కార్యకర్తలు అభిమానులు సెల్ఫీలు దిగడం విశేషంగా ఆకర్షించింది పలువురు కాంగ్రెస్ నాయకులు బుగ్గ కృష్ణమూర్తి మరి శ్రీనివాస్ రెడ్డి గిరిధర్ రెడ్డి సుధాకర్ గౌడ్ సంతోష్ రెడ్డి శామంతుల అనిల్ శ్రీనివాస్ రాజిరెడ్డి సాహెబ్ అతన్ని అభినందించారు.

### క్రికెట్ టోర్నమెంట్‌లో

## విజయాలతలకు బహుపతులు పంపిణీ




**ఎల్లారెడ్డిపేట జనవరి 14 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు విజేతలకు బహుమతులను అందజేసిన మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచి నర్సింహులు, గుండారం కృష్ణారెడ్డి ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల గొంతుకకు ప్రతీకగా ప్రజా జ్యోతి

కోరుట్లలో ప్రజా జ్యోతి 2026 క్యాలెండర్ ఆవిష్కరణ
సీఐ సురేష్ బాబు చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల







**కోరుట్ల,జనవరి 14 ప్రజాజ్యోతి** కోరుట్ల పట్టణంలో ప్రముఖ తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతి 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను కోరుట్ల సీఐ సురేష్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కోరుట్ల సీఐ కార్యాలయంలో జరగగా, ప్రజా జ్యోతి పత్రిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న తీరును ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.ఈ సందర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ, ప్రజా జ్యోతి పత్రిక సమాజంలో జరుగుతున్న సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతోందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ఆ బాధ్యతను ప్రజాజ్యోతి సమర్థవంతంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రజా జ్యోతి 2026 క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు పత్రిక భవిష్యత్తులో మరింత ప్రజాహిత కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజాజ్యోతి రిపోర్టర్ సుజాయిత్ అలీ, ప్రజాజ్యోతి రూరల్ రిపోర్టర్ మోహన్, పాత్రికేయులు,లక్ష్మిరాజాం,నర్సయ్య,రాజారెడ్డి,అన్వర్ సిద్ధికి, సాజిద్ అలీ, ముక్రం బైగ్,సలాఉద్దీన్,రమణ,హుస్సేన్, శ్రీకాంత్, శంకర్,అస్లాం,తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నీ ప్రారంభం



**బూర్గంపహాడ్, జనవరి14, (ప్రజాజ్యోతి):** బూర్గంపహాడ్ మండలంలోని కృష్ణసాగర్ కు చెందిన ఇర్రి రవికుమార్ జ్ఞాపకార్థంగా శాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని బుధవారం మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,ఎస్ఐ మేడా ప్రసాద్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరుగుతాయని,ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటి వాణి,మాజీ జడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ,జిల్లా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బోడ దివ్య,పంచాయతీ సెక్రెటరీ నాగిరెడ్డి, ఆర్గనైజర్స్, స్థానిక యువత పాల్గొన్నారు.

### రాజు వెడ్స్ రాంబాయి సినిమా

## దర్శకుడిని సన్మానించిన టేకులపల్లి యువకులు



**టేకులపల్లి,జనవరి14,ప్రజాజ్యోతి:** ఇటీవల విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా దర్శకుడు కాంపాడు సాయిలు ( జగదీష్) సంక్రాంతి పండుకు రెండురోజుల ముందు తన స్వగ్రామం అయిన ఇల్లందు మండలం కోమరారం గ్రామం వచ్చిన విషయం తెలుసుకొని బుధవారం టేకులపల్లి మండల యువకులు పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, టేకులపల్లి మండల కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్,అంతోటి రాకేష్, ఎస్. కె. నదీమ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబలో పుట్టి చిన్ననాటి నుండి కటిక పేదరికంలో పెరిగి ఏజెన్సీలు కూడా అత్యంత సినిమా పరిజ్ఞానం కలిగి ఉందని నిరూపించుకొని, నిజ జీవితంలో జరిగిన సన్నివేశాలను ధైర్యంగా తెలియజేయడం సంతోషకరం అని వారు అన్నారు.ప్రజలకు రాజు వెడ్స్ రాంబాయి సినిమా ప్రజలలో ఆదరణ ఎంతగానో రావడం ఎంతో సంతోషకరమని వారు తెలిపారు.ఏజెన్సీ మండలాల గ్రామీణ ప్రాంతాల్లో అధిక భాగం చిత్ర చిత్రీకరణ జరిగిందని పేర్కొన్నారు. మొదటి ప్రయత్నం మొదటి సినిమాలోని విజయం సాధించడం ఎంతో సంతోషకరమని వారన్నారు. ఇంకా ఇలాంటి విజయాలను మరెన్నో కలగాలని సాయిలు తరపున భగవంతుని కోరుకుంటున్నామని తెలిపారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

– ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట: సీఐ శ్రీలక్ష్మి



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 14, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం పెంట్లం గ్రామంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయసింహారెడ్డి పాల్గొని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతపై వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా తలకు రక్షణ కవచం ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు భద్రతా పట్టీలు వినియోగించాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ శ్రీలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువత, మహిళలు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా భోగి వేడుకలు

**చంద్రుగొండ జనవరి 14 ప్రజా జ్యోతి** చంద్రుగొండ మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారు జాము వరకూ వాడవాడలా, వీధివీధిలో, ప్రతి ఇంటి ముంగిట భోగి మంటలు వేశారు. వయోభేదం లేకుండా, చలిని లెక్కచేయ కుండా భోగి మంటల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అలాగే చిన్నపిల్లలపై ఆ భగవంతుడు భోగభాగ్యాలు ప్రసాదించాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, భోగి పళ్లను చిన్నారులపై పోసి దిష్టితీశారు.



### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

## చేతుల మీదుగా ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ



**దమ్మపేట, జనవరి 14 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామంలో గల గౌరవ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాజ్యోతి పత్రిక ప్రజల సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి సేవ చేస్తున్నదని ప్రశంసించారు. ముఖ్యంగా రైతాంగ సమస్యలపై నిరంతర కృషి చేస్తోన్న ప్రజాజ్యోతి పాత్ర అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలం ప్రజాజ్యోతి రిపోర్టర్ బెల్లంకొండ రామారావు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బరితెగింపు వెనుక బలమేంది..?

- బెల్ట్ షాపులపై చర్యలేవి..?
- అంతా మామూల్లే..! అంటూ విమర్శలు..!
- తీవ్రంగా విమర్శలు.. తీరు మారని అధికారులు..?
- ఎక్సైజ్ శాఖతో పాటు రక్షణ వ్యవస్థ కామ్ డౌన్..?




**బూర్గంపహాడ్ జనవరి 14 (ప్రజా జ్యోతి):** పిల్లి గుడ్డిదైతే ఎలుక ఏదో చూపించింది అన్న చందంగా.. సంబంధిత అధికారులు సప్పుడు చేయకపోవడంతో వైన్ షాపుల బరితెగింపుకు అంతు పొంతు లేకుండా పోతుంది. బహిరంగంగానే బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం అమ్ముకుంటూ ధనార్జనే లక్ష్యంగా వైన్ షాపులను నిర్వహిస్తున్నారు. మరి ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు అనే ప్రశ్నకి... వాళ్లేం చేస్తారు.. అంతా మామూల్లే..! అంటూ విమర్శలు..! అనే విమర్శలే సమాధానంగా వినిపిస్తున్నాయి. బూర్గంపాడు మండల పరిధిలోని మేజర్ పంచాయతీలైన సారపాక, బూర్గంపాడు తో పాటు సమీపంలోని సుమారు అన్ని పంచాయతీలలో విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వహణ కొనసాగుతున్నది అనేది జగమెరిగిన సత్యం. బెల్ట్ షాపులలో అమ్ముతున్న మద్యం ను అధిక ఒక్కో బాటిల్ పై ఎమ్మార్పీ కంటే సుమారు 50 నుంచి 70 రూపాయలు ఎక్కువ రేటుకు అమ్మకాలు చేస్తున్నారు. అది మాత్రమే కాకుండా రాత్రి, పగలు తేడా లేకుండా ఇష్టానుసారంగా మద్యంతోని వ్యాపారం చేయడమే కాకుండా... శాంతి భద్రతల సమస్యలు తలెత్తే విధంగా బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగుతుంది. ఇటీవల జిల్లాలో బెల్ట్ షాపుల వద్ద గొడవలు జరిగి హత్యలు చోటు చేసుకున్న సందర్భాలు కళ్ళ ముందే కనిపిస్తున్నాయి. అయినప్పటికీ అధికారులు బెల్ట్ షాపులను కట్టడి చేయకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో బెల్ట్ షాపుల నిర్వహణకు అధికారుల అండదండలు మెండుగా ఉన్నాయా..? అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సిండికేట్‌తో కుదరదు... కానీ ప్రీమియం బ్రాండ్లు బెల్ట్ షాపులకే..**

**సారపాకలో మద్యం షాపుల యజమానుల వినూత్న ప్రవర్తన...**

మండల పరిధిలోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పడిన ఐదు మద్యం షాప్ లలో సమన్వయం లేనట్లు తెలుస్తోంది. వివరాల్లోకెళ్తే సారపాక లో ఉన్నటువంటి రెండు షాపులు సిండికేట్ కు అంగీకరించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కాగా బెల్ట్ షాపులకు ప్రీమియం బ్రాండ్లను సరఫరా చేస్తూ ద్వంద్వ వైఖరి ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరైనా వెళ్లి వివరణ అడుగగా స్టాక్ అయిపోయింది వాటర్ బాటిల్‌అంటూ పొంతనలేని సమాధానం చెబుతున్నట్లు పలువురు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.

**– అంతా మామూల్లే..! అంటూ విమర్శలు..!**

ప్రభుత్వం నిబంధనల ప్రకారం టెండర్ల ద్వారా ఏర్పాటుచేసిన వైన్ షాపులలో అమ్మవలసిన మద్యం వైన్ షాపులలో కంటే బెల్ట్ షాపులలోనే ఎక్కువగా అమ్ముడుపోతోంది. టెండర్ల ద్వారా వైన్ షాపులను దక్కించుకున్న కొందరు సిండికేట్ గా ఏర్పడి ఎక్కువగా వ్యాపారం జరిగే మద్యాన్ని వైన్ షాపులలో అమ్మకుండా కేవలం బెల్టు షాపులకు మాత్రమే అధిక ధరకు సప్లై చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. నిబంధనలు ఎట్లా పోతే మాకేంది మా జేబులు నిండుడే మాకు కావాల్సింది అని వైన్ షాపు నిర్వాహకులు అనుకుంటున్నారో... లేదా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు అదేవిధంగా ఆలోచిస్తున్నారో... తప్పు ఎక్కడ జరుగుతుందో కానీ బెల్ట్ షాపుల వ్యవహారం మాత్రం జోరుగా నడుస్తుంది. నిబంధనలను పాటించకుండా జరుగుతున్న మద్యం వ్యాపారాన్ని అరికట్టవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు వరుస వార్తలు వస్తున్నా... చలనం లేకపోవడంతో స్థానికులు ఇదెక్కడి చోద్యమ అంటూ ముక్కు మీద వేలు వేసుకోవలసిన దుస్థితి బూర్గంపాడు మండల వ్యాప్తంగా నెలకొంది. వాళ్లు చర్యలు తీసుకోవడంలో ఆసక్తి చూపడం లేదు కాబట్టే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అంత మామూల్లే..! అంటూ స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ బహిరంగంగా నిబంధనలను బేఖాతారం చేస్తూ నడుస్తున్న బెల్ట్ షాపులను అధికారులు కట్టడి చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. బెల్ట్ షాపులపై, వాటికి అధిక ధరకు మద్యం అమ్ముకుంటున్న అందిస్తున్న వైన్ షాపులపై ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం స్థానికంగా తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక కారణాలు ఏమిటో తెలియాల్సి ఉంది. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్థానికంగా ఏర్పాటైన వైన్ షాపులపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# 29మంది మావోయిస్టుల లొంగుబాటు





**చర్ల, జనవరి 14:(ప్రజా జ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుక్మా లో నక్సల్ ప్రభావిత ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడంలో ఒక పెద్ద పురోగతి సాధించబడింది. బుధవారం దర్భా కేరళపాల్ ఏరియా కమిటీలలో చురుకుగా ఉన్న 29 మంది నక్సలైట్లు పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్, ఏఎస్పీ రోహిత్ షా సి ఆర్ పీ ఎఫ్ 74వ బెటాలియన్ కమాండెంట్ హిమాన్షు పాండే ముందు లొంగిపోయారు. గోగుండ ప్రాంతంలో భద్రతా శిబిరాన్ని ఏర్పాటు చేయడం వల్ల నక్సలైట్ కార్యకలాపాలను సమర్థవంతంగా అరికట్టగలిగారు అని క్రమంగా పెరుగుతున్న భద్రతా ఉనికి, వేగవంతమైన అభివృద్ధి పనులు ప్రభుత్వ పునరావాస విధానం నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి తిరిగి రావడానికి ప్రోత్సహించాయి అని లొంగిపోయిన నక్సలైట్లందరూ దర్భా కేరళపాల్ ఏరియా కమిటీలలో చాలా కాలంగా చురుకుగా ఉన్నారు అని వివిధ నక్సలైట్ కార్యకలాపాలలో పాల్గొన్నారు అని అధికారులు అన్నారు . ఈ సందర్భంగా, పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ లొంగుబాటు పునరావాస విధానం నక్సలైట్లు హింసను విడిచిపెట్టి గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అవకాశాన్ని కల్పిస్తోందని అన్నారు. ఈ ప్రాంతంలో శాంతి అభివృద్ధి భద్రతా దళాల చర్యతో పాటు, విశ్వాసాన్ని పెంపొందించడంపై కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఏఎస్పీ రోహిత్ షా అన్నారు. గోగుండలో శిబిరం ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత భద్రతా వ్యవస్థ బలోపేతం అయిందని, ఇది సాధారణ పౌరుల విశ్వాసాన్ని పెంచిందని నక్సలైట్ల ప్రభావాన్ని బలహీనపరిచిందని సి ఆర్ పీ ఎఫ్ 74వ బెటాలియన్ కమాండెంట్ హిమాన్షు పాండే అన్నారు.లొంగిపోయిన మావోయిస్టులకు ఛత్తీస్‌గఢ్ నక్సలైట్ సరెండర్/బాధితుల సహాయ పునరావాస విధానం 2025 కింద 50,000 ప్రోత్సాహకం ఇతర సౌకర్యాలు అందించబడతాయి అని తద్వారా వారు సాధారణ గౌరవప్రదమైన జీవితాన్ని గడపవచ్చు అని అన్నారు . ఈ సందర్భంగా, ఎస్పీ కిరణ్ చవాన్ మిగిలిన మావోయిస్టులు హింస మార్గాన్ని విడిచిపెట్టి పూనా మార్గెమ్ ప్రచారంలో చేరి శాంతి అభివృద్ధి మార్గాన్ని అవలంబించాలని విజ్ఞప్తి చేశారు.

### డ్రోన్ కెమెరాల సహాయంతో

## కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడులు





**సత్తుపల్లి జనవరి14(ప్రజా జ్యోతి)** ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు కోడి పందేల పై ప్రత్యేక దృష్టి డ్రోన్ల సహాయం (డ్రోన్ సర్వేలన్స్)తో కోడి పందేలు జరుగుతున్న స్థావరాలను గుర్తించడంలో ఖమ్మం జిల్లా పోలీసులు నిమగ్నమ య్యారు.సత్తుపల్లి సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ల నిఘా బృందాలు దాడులు నిర్వహించి కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకుంటున్నారు.ముఖ్యంగా సంక్రాంతి సమయంలో నిషేధిత జూద కార్యక లాపాలను అరికట్టడానికి, నిఘా పెంచి, నిందితులను పట్టుకోవడానికి డ్రోన్ కెమెరాలను ఉపయోగించి కోడి పందేలను పర్యవేక్షిస్తున్నారు,పోలీసులు డ్రోన్ కెమెరాలను ఎగురవేసి, కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను, జనసమూహాలను, పందేల రాయుళ్లను గుర్తించడం సులభమవుతోందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు.చట్టాన్ని అమలు చేయడం కోడి పందేలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం,శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల లక్ష్యంగా డ్రోన్ల ద్వారా సమాచారం సేకరించి, దాడులు నిర్వహి స్తున్నామని తెలిపారు.నిషేధిత కార్యకలాపాలలో పట్టుబడిన వారిపై చర్యలు తీసుకోవడం,కోడి పందేలకు స్థలాలు కేటాయించిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం.సంక్షిప్తంగా, డ్రోన్ కెమెరాల ద్వారా కోడి పందాల నిఘా, నియంత్రణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా బోగి వేడుకలు



**నేలకొండపల్లి, జనవరి 14 ప్రజా జ్యోతి:** మండలం లోని వివిధ గ్రామాలలో బోగి వేడుకలు అంగరంగ వైభంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి ఉత్సవాలు చేపట్టారు. నేలకొండపల్లి లో పలు దేవాలయాలలో గోదాదేవి కళ్యానం నిర్వహించారు. కోరట్లగూడెంలో బోగి మంటల వద్ద సందడి చేశారు. బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్, షేక్ సైదా, షేక్ మహబూబ్, పాషా, గడిపల్లి శ్రీను, షేక్ లాల్ పాషా, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన సంబురాలలో జెర్రిపోతుల అంజిని, రాయపూడి రోహిత్ తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో భోగి సంబురాలు ఘనంగా నిర్వహించారు.

## రామదాసు జయంతి ఉత్సవాలకు రండి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అహ్వానం





**నేలకొండపల్లి, జనవరి 14 ప్రజా జ్యోతి:** ఈ నెల 23 నుంచి జరగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను నిర్వహాకులు అహ్వానించారు. బుధవారం హైద్రాబాద్ నుంచి మధిర వెళు న్న భట్టి మండలం లోని పైనంపల్లి టోలేట్ వద్ద స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రిక ను అందించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. ఉత్సవాల ఏర్పాట్లు, జరిగే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ పి –బచ్చలకూరి నాగరాజు, కొమ్మినేని రమేష్ బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ,ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ పి –బచ్చలకూరి నాగరాజు, కొమ్మినేని రమేష్ బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెర్రిపోతుల బాబి, విద్వత్ కళాపీఠం ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,.

# 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన

## సీపీఐ మహాసభలకు రేవంత్ హాజరు

ఖమ్మం,జనవరి14(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహాసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.








# శబరిగిరులపై మకరజ్యోతి దర్శనం

మొదటిపేజీ తరువాయి..

జనవరి 14వ తేదీ మకర సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల మధ్య మకర జ్యోతి దర్శనమిచ్చింది. అయితే ఈ సారి మకరవిలక్కు ఉత్సవాలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.కేరళ హైకోర్టు ఆదేశాలతో దర్శన కోటాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులు పక్కాగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ మకర దర్శనం కోసం సన్నిధానం, పంబ, శబరిమల కొండ, నీలిమల ప్రాంతాలు అయ్యప్ప స్వాములతో కిక్కిరిసిపోయాయి. దాంతో బుధవారం ఉదయం 10గంటల తర్వాత పంబ నుంచి సన్నిధానానికి భక్తులను అనుమతించ లేదని సమాచారం. పంచగిరులు.. నీలిమల, కరిమల, శబరిమల, అప్పాచిమేడు, అలుదామేడు ప్రాంతాల్లో ఈ దివ్య జ్యోతి దర్శనం స్పష్టంగా కనిపించింది.



దాంతో ఆయా ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. శబరిమలలో సంక్రాంతి పండగ వేళ.. పంచగిరులపై మకరవిలక్కు (మకర జ్యోతి)గా అయ్యప్ప స్వామి వారు దర్శనమిస్తారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. గత కొన్ని శతాబ్దాలుగా ఈ ఆచారం కొనసాగుతోంది. దాంతో లక్షలాది మంది భక్తులు శబరిమలకు మకర సంక్రాంతి వేళ.. తరలివస్తారు. మరోవైపు ఈ రోజు అంటే.. బుధవారం మధ్యాహ్నం 3.13 గంటల నుంచి మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రారంభమైంది. దీంతో స్వామివారికి మేల్ శాంతుల పేరిట తంత్రిలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇక జనవరి 12వ తేదీన పందళం రాజప్రసాదం నుంచి బయలుదేరిన స్వామివారి ఆభరణాలు ఈ రోజు సాయంత్రం 5.20 గంటలకు స్వామివారి సన్నిధికి చేరుకున్నాయి. వాటిని స్వామివారికి అలంకరించి.. మహదీపారాధన నిర్వహించారు.



ఈ దీపారాధన అనంతరం పొన్నంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు దర్శనమిచ్చింది. అంటే సాయంత్రం 6.30 గంటల నుంచి 6.45 గంటల వరకు అంటే పావుగంట మధ్య మూడుసార్లు స్వామివారు దీప రూపంలో దర్శనమిచ్చారు. జనవరి 19వ తేదీ వరకు స్వామివారి దర్శనం కొనసాగనుంది. ఆ మరునాడు అంటే జనవరి 20వ తేదీ ఆలయాన్ని మూసివేయనున్నారు.




# టీఎంసి పిటిషన్ తిరస్కరణ

మొదటిపేజీ తరువాయి..

ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ సీజ్ చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు బుధవారం నాడు డిస్పోజ్ చేసింది. సుప్రీంకోర్టులో ఇదే తరహా పిటిషన్ వేసినట్టు ఈడీ చెప్పడంతో ఆ సంస్థ వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈడీ వేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం గురువారం నాడు విచారణ జరుపనుంది. టీఎంసీకి సంబంధించిన ఎలాంటి డేటాను తాము సీజ్ చేయలేదని కోల్‌కతా హైకోర్టులో విచారణ సందర్భంగా ఈడీ తెలిపింది. కస్టడీలోకి తీసుకోని సామగ్రిని సురక్షితంగా ఉంచాలనడం ఏమిటని ప్రశ్నించింది. ఇది డేటా భద్రతకు సంబంధించిన అంశమే అయితే ఇందుకు సంబంధించిన విజ్ఞప్తిని తాము కట్టుబడి ఉంటామని, ఈడీ ఎలాంటి డేటాను స్వాధీనం చేసుకోలేదని, ఇందుకు భిన్నంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే ఆ డేటా తీసుకువెళ్లారని తెలిపింది. తమ తనిఖీలతో తృణమూల్ కాంగ్రెస్‌కు అసలు సంబంధమే లేదని వివరించింది. కాగా, ఎన్నికలకు సంబంధించిన తమ పార్టీ డేటాను ఈడీ సీజ్ చేసినందున ఆ డేటాకు భద్రత కల్పించాలని కోర్టును టీఎంసీ కోరింది.తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త, ఐ–ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ ఇటీవల దాడులు జరిపింది. దీంతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించిన పేపర్లు, పార్టీ ఎన్నికల వ్యూహాలకు సంబంధించిన సమాచారం కలిగిన కంప్యూటర్ హార్డ్ డ్రైవ్‌లు, కీలకమైన డిజిటల్ మెటీరియల్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఈడీ ప్రయత్నించినట్టు ఆమె ఆరోపించారు. మమతా బెనర్జీ చర్యను బీజేపీ తీవ్రంగా ఖండించింది. లీగల్ ఇన్వెస్టిగేషన్‌ను రాజకీయ అంశంగా చేసుకుని రాజ్యాంగ సంస్థలు, చట్టబద్ధ పాలనను బలహీన పరిచేందుకు సీఎం ప్రయత్నించినట్టు ఆరోపించింది. దర్యాప్తు సంస్థల వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ఎలాంటి చర్యలనైనా తాము తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది.













Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967